ఓం భూర్భువః స్వః తత్సవితుర్వరేణ్యం భర్గోదేవస్య ధీమహి ధియోయోనః ప్రచోదయాత్



# యుగశక్తి  గాయత్రి



ఓం వందే భగవతీం దేవీం శ్రీరామంచ జగద్గురుం
పాదపద్మే తయోః శ్రిత్వా ప్రణమామి ముహుర్ముహుః

ప్రఖర ప్రజ్ఞ | మాతృ దేవోభవ ! పితృ దేవోభవ ! ఆచార్య దేవోభవ ! అతిథి దేవోభవ ! | సజల శ్రద్ధ

సంకల్పం - సంరక్షణ
వేదమూర్తి, తపోనిష్ఠ, పండిత
**శ్రీరామ శర్మ ఆచార్య**
శక్తి స్వరూపిణి
**మాతా భగవతీ దేవి శర్మ**

ప్రధాన సంపాదకులు
డా॥ ప్రణవ్‌పండ్యా
సంపాదకులు
బి.సి హెచ్.వి. సుబ్బారావు
(అశ్విని)
ఉప సంపాదకులు
ముక్కామల రత్నాకర్
సంపాదక మండలి
సాధన నరసింహాచార్య
శ్రీమతి లక్ష్మీరాజగోపాల్
డి.వి.ఆర్. మూర్తి

సంపుటి 22 - సంచిక 5
**అక్టోబర్ 2017**

పత్రిక అందనివారు మరియు పత్రికకు సూచనలు, సలహాలు ఇవ్వదలచినవారు ఈ క్రింది ఫోన్ నంబర్లలో సంప్రదించగలరు.
**040-39560330**
**040-23700722**
**99494 11181**

## జీవన సాధన

జీవన సాధనలో వారు అతి దుర్లభ కార్యాలను, ఆశ్చర్యకరమైన కార్యాలను చేసి చూపారు. మహాయోగులకూ, సిద్ధపురుషులకూ సైతం అసాధ్యములైన మహా శక్తులను ఆర్జించారు. వాటిని పాత్రత కలిగిన వ్యక్తులకు రెండు చేతులా ధారపోశారు.

సాధకులుగా వారి జీవితం ప్రచండంగా, తీక్షణంగా, పరాక్రమశోభితంగా ఉంది. సిద్ధపురుషులుగా వారు కరుణామయులు, భక్తవత్సలులు, దయాసముద్రులు. శిష్యుల కన్నీళ్ళను తుడవడానికై తమను తాము అర్పించుకున్న మహాసిద్ధులు వారు. శిష్యులు అనుభూతి పొందగలిగితే – వారి ఆ స్థితి ఈ క్షణంలోనూ ఉంది. వారి శరీరం అదృశ్యం అయింది. అయినా – వారి పరచేతన శిష్యుల జీవితాలలో కణకణంలో ఉన్నది.

ఒక సందర్భంలో గురుదేవులు ఇలా వాగ్దానం చేశారు –

"సాహసి, వివేకి అయిన సఫల వ్యక్తిగా మిమ్మల్ని మీరు మలచుకోవడానికీ, తీర్చిదిద్దుకోవడానికీ, సవరించుకోవడానికీ, అనుభూతి పొందడానికీ ప్రయత్నించండి. వినమ్రత మీ గుర్తు కావాలి. వసంత తపస్సు సందేశంలా మీ శీలం సుగంధ భరితం కావాలి. అపారమైన ధైర్యంతోపాటు మీలో నిరంతరం శ్రమించే సామర్థ్యం ఉండాలి. పూర్తిగా ప్రయత్నిస్తూన్నప్పటికీ ఏదైనా ఆటంకం ఎదురైతే, వైఫల్యం తటస్థితే – ఏ మాత్రం చలించకండి. ధైర్యం కోల్పోకండి. ఆ స్థితిలో – వేయి రెట్లు సాహసంతో సాధనా పథంలో పురోగమించండి. వైఫల్యం క్షణికం. అంతిమ విజయం తథ్యం. జీవనసాధనలోని చరమ స్థితిపై మీకే, కేవలం మీకే అధికారం ఉన్నది. తప్పనిసరిగా జరిగే ఆ పరిణామాన్ని ఎవ్వరూ ఆపలేరు.

"ఎందుకంటే – నిన్ను ఆ శిఖరాగ్రానికి చేర్చే బాధ్యత నాదే."

గురుదేవులు చేసిన ఈ వాగ్దానం శిష్య – సాధకులకు వేయి ఏనుగుల బలం ఇచ్చే దివ్య ఔషధం.

ఆ బలంతో జీవన సాధనను తీవ్రతరం చేయడం శిష్య–సాధకుల కర్తవ్యం.

# విషయసూచిక


1. **సంపాదకీయం:** జీవన సాధన 3
2. **విషయసూచిక & సద్గురు వచనామృతం** 4
3. **పరమపూజ్య గురుదేవుల సుదీర్ఘయాత్ర-64:** అందరి పట్ల ఆప్యాయత/తల్లి లాలన 5
4. **జీవన సాధనకు పావన ప్రేరణ:** శ్రీపాద శిలపై స్వామి వివేకానందుల వారి సంకల్పం 9
5. **గురుదేవుల అమృతవాణి:** సాధన ద్వారా సిద్ధి : నా అనుభవ సారం 11
6. **మాతా భగవతీదేవిశర్మ దివ్యచరిత్ర-7:** యుగశక్తి ప్రాణప్రతిష్ఠ గాయత్రీ తపోభూమిలో 14
7. **గురుదేవుల అమృతవాణి:** జీవన సాధనకు మూలసూత్రాలు 16
8. **భావితరాలకు భగవద్గీత** 18
9. **సూక్తి సుధా కలశం - సుమతి శతకం** 19
10. **ప్రజ్ఞా పరిజనులకు ఏడు మహావ్రతాలు** 20
11. **ప్రజ్ఞా పరిజనులకు ఏడు నియమాలు** 23
12. **గురుదేవుల అమృతవాణి:** కార్యకర్తలే నా అవయవాలు 25
13. **ప్రజా సేవకులకు విషతుల్యం - అహంకారం** 27
14. **పూజ్య గురుదేవుల అమృతవాణి:** ఆధ్యాత్మికత యొక్క అసలైన సంపదలు-5 29
15. **నా వారితో నా మాట:** తొమ్మిది సంవత్సరాల మాతృశక్తి శ్రద్ధాంజలి నవసృజన మహాపునశ్చరణ-5 32
16. **ఆరోగ్య సూత్రాలు-2:** జ్వరాలు 36
17. **వీడియో రథాలతో దేశం మొత్తం మథించుట** 38
18. **వార్తలు:** ఉభయ తెలుగు రాష్ట్రాలలో జరిగిన వివిధ కార్యక్రమాలు 40
19. **అశ్వమేధ శక్తి కలశ రథ తీర్థయాత్ర రూట్ వివరాలు** 41




## సద్గురు వచనామృతం

### మానవ జీవన లక్ష్యం

దైవత్వాన్ని పొందటానికి మొదటి మెట్టు మానవ జీవితమే. ప్రాపంచిక మాయా మోహాలలో చిక్కుకుని, మనిషి తన జీవిత లక్ష్యాన్ని మరచిపోతే అతను నిరంతరం ఏడుస్తూనే ఉండాలి.

మానవ జీవితం లక్ష్యాన్ని చేరటానికై మనం వందల కొలది కష్టాలను ఎదుర్కోవలసి వస్తుంది. అయితే క్షణిక సుఖాలలో మునిగి, మన లక్ష్యం నుండి దృష్టిని మరల్చితే మనం ఎల్లకాలం పశ్చాత్తాపపడవలసి వస్తుంది. ఆ తరువాత ఈ పశ్చాత్తాపం వల్ల ప్రయోజనమేదీ ఉండదు. మనం మనలను గుర్తించి, ఆశయప్రాప్తికై నడుం బిగించడం మరింత ఉత్తమం.

ఈ ప్రపంచం ఒక రంగస్థలం. మనమందరం కూడా ఈ ప్రాపంచిక రంగస్థలంపై మన పాత్రలను నిర్వహించ టానికి వచ్చాం. మనం మనకు అప్పగించబడిన కార్యాన్ని క్రమంగా నిభాయించలేకపోతే నాటక కర్త అయిన సూత్ర ధారునికి మనమీద కోపం వస్తుంది. ఆ కోపం మరీ ఎక్కువ అయితే రంగస్థలంపై మన నేర్పు చూపించడానికి పంపించడు. నాటకమండలి సభ్యులు తమ యజమానికి భయపడి పనిచేస్తారు. అలాగే మనం కూడా పరబ్రహ్మ పరమాత్మకు భయపడుతూ అన్ని పనులూ చేయాలి. ఈ ప్రపంచంలో పుట్టిన ప్రతివాడూ చావ వలసిందేనని మనందరికీ తెలుసు. మరి కొద్దిపాటి జీవిత కాలాన్ని మనం ఎందుకు దుఃఖదాయకం చేసుకోవాలి?

*(అఖండజ్యోతి, ఆగస్టు 1951)*

*అనువాదం-ఊటుకూరి సత్యనారాయణ గుప్త*

**చేసే సాధన చిత్తశుద్ధితో, నిష్ఠతో చేయండి**

పరమపూజ్య గురుదేవుల సుదీర్ఘయాత్ర-64

# అందరి పట్ల ఆప్యాయత/తల్లి లాలన



పిల్లల బాధ్యత మాత్రమే కాదు, భగవతీ దేవి 'అఖండజ్యోతి', బాధ్యత ఇంటికి వచ్చే అతిథుల బాధ్యత కూడా స్వీకరించారు. మొదటి రోజు నుండే ఈ ఇల్లు, మనుషులు, కుటుంబం అంతా పరిచయం ఉన్నట్టే అనిపించింది. మాటవరస కోసం తాయిజీ ఇంట్లో అవసరాలు, అలవాట్ల గురించి చెప్పింది. చెప్పినవాటి గురించి మళ్ళీ అడగ వలసిన పని రాలేదు. 'అఖండ దీపాన్ని' చూసు కోవడంతో బాధ్యతలు మొదలైయ్యాయి. ఇదే మొట్టమొదటి పని. ఆ తరువాతే పిల్లలతో పరిచయం అయింది. శ్రీరామ్‌తో పరిచయం ఇంకా తరువాత అయ్యింది.

అప్పటి కట్టుబాట్ల ప్రకారం వధూవరులు ఒకరినొకరు పెళ్ళికి ముందు చూసుకోలేదు. పెళ్ళైయ్యాక కూడా వధువు తన జీవిత భాగస్వామిని చూడలేదు. యజ్ఞం జరిగినప్పుడు, పూజ చేసేటప్పుడు చాటుగా చూడడమే. నేరుగా పరిచయం అయ్యాక శ్రీరామ్ తన భర్త మాత్రమే కాదు, తన ఇష్టదేవత, ఆరాధ్యుడు అనిపించింది. చిన్నప్పటి నుండి ఏ శివుడిని ఆరాధిస్తోందో, ఆయనే లౌకిక జీవితంలో ఈ రూపంలో వచ్చినట్టు అనిపించింది.

పరిచయం అయిన మొదట్లో, శ్రీరామ్ అన్న మొట్ట మొదటి మాట, "ఈ పిల్లల బాధ్యత ఎలాగూ తీసుకున్నావు, వేరే పిల్లలు కూడా నిన్ను అమ్మ అనే పిలుస్తారు."

తల పైకెత్తి అయోమయంగా చూసింది భగవతీదేవి. మీరన్న మాటలకి అర్థం ఏమిటి అని ప్రశ్నిస్తున్నట్టుగా శ్రీరామ్ వంక చూసింది. శ్రీరామ్ కూడా ఏదో ఆలోచించి చెప్పిన మాటలు కాదు. అంతరంగం నుండి ప్రేరణ కలిగి, అనాయాసంగా వచ్చిన మాటలవి. "ముమ్ముందు మనం వేల, లక్షల మందిని చేరుకోవాలి. వాళ్ళు కూడా మనల్ని వెతుక్కుంటూ వస్తారు. వారందరికీ నీవు తల్లిగా మమకారాన్ని పంచాలి."

చలనం లేకుండా ఆవిడ శ్రీరామ్ వంక చూస్తూనే ఉన్నది. చూసినంత సేపూ ఆవిడకి భర్తలో ఒక మనిషి రూపంలో ప్రకాశ పుంజం నిలబడినట్టు కనిపించింది. మనసులోనే అనుకున్నది, అనుభవించింది, "మీరు నాకు కేవలం భర్త, జీవిత భాగస్వామి కాదు. గురువు కూడా. గురుదేవ పరబ్రహ్మ." ఈ భావాలు ఉదయించి నప్పుడే మనసులో శివస్తుతి స్ఫురించింది. 'నమామీ శమీశాన నిర్వాణ రూపం'. రోజూ పూజలో ఇదే పాడేవారు. శ్రీరామ్ చరణాలకు ఆత్మ నివేదన చేసుకుంది. యోగం, జ్ఞానం, కర్మ, విద్య, భక్తి మొదలైనవాటితో కాక కేవలం నివేదన, సమర్పణ భావాల ఆధారంగా అర్పించుకుంది. ఆ సమర్పణను స్వీకరించాలని వినయంగా కోరుకుంది.

చూనాకంకడ్ స్థలంలోని ఆ ఇల్లు చిన్నదైంది. అఖండజ్యోతి కుటుంబ సభ్యులు పెరగసాగారు. వారికన్నా కూడా జిజ్ఞాస ప్రవృత్తి కలిగినవాళ్ళు ఎక్కువగా రాసాగారు. శ్రీరామ్ నిర్వహించే యజ్ఞాలు, చిన్నపాటి కార్యక్రమాలకు వచ్చేవారిలో ఏదైనా తెలుసుకోవాలనే ఉత్కంఠ కలిగితే మొహమాటం లేకుండా ఇంటికి వచ్చేసేవారు. వీరిలో కొందరు వ్యక్తిగత సమస్యలతో కూడా వస్తూంటారు. యజ్ఞం చేసేటప్పుడు శ్రీరామ్ దాని ఉద్దేశం గురించి కూడా చెప్తూండేవారు. అగ్నిలో అర్పించే సమిధలు, ఆహుతుల లాగానే తమని తాము అర్పించుకుంటేనే పుణ్యం వస్తుంది. వాటితో పాటు మనలోని దోషాలను కూడా ఆహుతి చేయాలి. ఇతరుల సేవ చేయడానికి ఎంతగా పూనుకుంటే అంతటి పుణ్యఫలం వస్తుంది.

ఆ సందేశాన్ని విస్తారంగా కొందరే అర్థం చేసుకోగలిగే వారు. కుటుంబ కలహాలు, ఇతర సమస్యలతో ఇబ్బంది పడేవారే ఎక్కువగా వచ్చేవారు. ఇల్లు, బాంధవ్యాల వల్ల బాధపడేవారు రోజుకు కనీసం ఇద్దరు, ముగ్గురైనా వచ్చేవారు. శ్రీరామ్ ఇంట్లో లేనప్పుడు తాయిజీ వీరిని పరామర్శించేది. కాని రానురాను తాయిజీకి ఇందులో ఆసక్తిపోయింది. భగవంతుడి భజన చేయమని చెప్తూండేది. ఆవిడకి కూడా

**గురువు కంటే గురునామానికి ఎక్కువ శక్తి ఉంటుంది**

అదే నచ్చేది. మెల్లిమెల్లిగా ఆవిడ ఈ బాధ్యత నుండి తప్పుకుని కోడలు భగవతీదేవిని ముందుకు పంపేది. కోడలికి అనుమానం వస్తే తాయిజీ నచ్చచెప్పారు. మున్ముందు ఇలా దుఃఖాలతో వచ్చేవారి సంఖ్య చాలా పెరుగుతుంది, అప్పుడు మొత్తం తానే చూసుకోవాలని శ్రీరామ్ కూడా చెప్పారు. అతికష్టం మీద ఆవిడ అందరిని కలవడానికి ఒప్పుకుంది. అది కూడా శ్రీరామ్ ఇంట్లో లేనప్పుడు మాత్రమే చూసుకుంటానని చెప్పింది.

సంఖ్య పెరిగినకొద్దీ కొత్త ఇల్లు అవసరం అనిపించింది. డాంపియర్ పార్క్ దగ్గర 12 గదులున్న రెండతస్థుల ఇంటి గురించి తెలిసింది. అద్దె నెలకు ఎనిమిది రూపాయలు. ఇల్లు చూడడానికి వెళ్ళినప్పుడు చుట్టుపక్కలవారు శ్రీరామ్‌కు ఆ ఇల్లు గొడవల్లో ఉందని చెప్పారు. రెండు కుటుంబాలు అది తమదే అని వాదిస్తున్నాయి. ఏ ఒక్కరు దాన్ని అమ్మాలన్నా, అద్దెకివ్వాలని చూసినా గొడవ మొదలవుతోంది. శ్రీరామ్ పేరు ప్రతిష్ఠలు తెలిసినవారు ఆయన తలుచుకుంటే ఇద్దరి మధ్య రాజీ కుదర్చగలరు అని సలహా ఇచ్చారు. కాని శ్రీరామ్ మధ్యవర్తిగా ఉండడం ఇష్టపడలేదు.

మరి కొన్ని ఇళ్ళు చూశారు. చివరికి ఘియామండిలో ఇల్లు కుదిరింది. ఇది కూడా రెండతస్థుల భవనం. సందు చివరున్న ఈ ఇల్లు (ప్రస్తుతం అఖండజ్యోతి కార్యాలయం ఉన్న భవనం) సౌకర్యంగా అనిపించింది. అద్దె కుదిరాక మొదటి అంతస్తులో అఖండదీపం మరియు గాయత్రీ విగ్రహం ప్రతిష్ఠించారు. మంచి రోజు చూసుకుని గృహప్రవేశం చేసినప్పుడు సుమారు నలభై మంది వచ్చారు.

## కొత్తింట్లో కొత్త సవాళ్ళు

ఇల్లు మాట్లాడుకునేటప్పుడే చుట్టుపక్కలవాళ్ళు శ్రీరామ్‌ని హెచ్చరించారు. ఆ ఇల్లు కొన్ని నెలలుగా ఖాళీగా ఉంది. ఎవరైనా ఉండడానికి వచ్చినా కొద్ది రోజుల్లోనే వెళ్ళిపోయేవారు. ఆ ఇంట్లో ప్రేతాత్మలు తిరుగుతాయి అంటారు. ఎవరిని ఉండ నివ్వవు. శ్రీరామ్ ఇల్లు తీసుకోవాలి అనుకున్నప్పుడే అందరూ ఈ విషయం చెప్పారు. వారి ఉద్దేశంలో వారు శ్రీరామ్‌కి హితవు బోధిస్తున్నాట్టు. కాని శ్రీరామ్, ప్రేతాత్మలుంటే ఉండ నివ్వండి, మాకెలాంటి అసౌకర్యం ఉండదు. వాటికి సర్దిచెప్పు కుంటాను అన్నారు.

వినేవాళ్ళంతా శ్రీరామ్ వెక్కిరిస్తున్నారు అనుకున్నారు. కాని శ్రీరామ్ అది కాదని వారికి అర్థమయ్యేటట్టు చెప్పారు. మేము సాధకులం. గాయత్రీ ఉపాసకులు వైరాన్ని కోరుకోరు. మాధవా చార్యుడు అనే సాధకుని గురించిన కథ కూడా చెప్పారు. సాధన చేసే కాలంలో మాధవాచార్య స్వామి పన్నెండేళ్ళు గాయత్రీ సాధన చేశారు. జపం, తపస్సు, వ్రతాలు, అనుష్ఠానా లను తన్మయత్వంతో చేసినా కూడా ఎటువంటి లాభం కనిపించ లేదు. శారీరికంగా, మానసికంగా, ఆత్మిక స్థాయిలో కూడా యదాస్థితి ఉన్నట్టు అనిపించేది. నిరాశ చెందారు.

ఆత్మిక క్షేత్రంలో తొందరగా ప్రగతి సాధించాలని ఒక తాంత్రిక బాలయోగి మాధవాచార్యుని చేత భైరవ ఉపాసన చేయించారు. మాధవాచార్యునికి సిద్ధుల పట్ల తీవ్రమైన ఆకర్షణ ఉండేది. ఆయన భైరవ ఉపాసన మొదలుపెట్టారు. నలభై రోజుల్లోనే ఉపాసన పరిణామాలు కనిపించాయి. భైరవుని స్వరం వినిపించింది. వరం కోరుకోమన్నారు. మీరు ప్రత్యక్షంగా దర్శనమివ్వండి అని కోరాడు. కాని 'నీవు గాయత్రీ ఉపాసన చేసావు. నేను గాయత్రి ఉపాసనకులకు ప్రత్యక్షంగా కనబడ లేము. ఆ ఉపాసన తేజస్సును మేము వశం చేసుకోలేము.' అన్నారు. అయినా గాయత్రీ ఉపాసనతో నాకెలాంటి లాభం రాలేదన్నాడు మాధవాచార్యుడు.

గాయత్రీ ఉపాసనతో కషాయ కల్మషాలు, పూర్వజన్మ పాపాలూ అన్నీ పోయాయి అని భైరవుడి నుండి జవాబు వచ్చింది. ఆత్మిక లాభం కనిపించే సమయానికి మీరు ఆ మార్గాన్ని వదిలేశారు. సాధన వదిలేసినా ఆ తేజస్సు ఎప్పటికీ మీతోనే ఉంటుంది. ఈ కథ వింటే గాయత్రీ ఉపాసకులు ప్రేతాత్మలకు భయపడనవసరం లేదు అని వారికి అర్థం అవుతుంది అనుకున్నారు. కాని వారు తృప్తిపడలేదు. ఎక్కువరోజులు ఆ ఇంట్లో ఉండలేరు అని శ్రీరామ్‌తో నేరుగా అన్నవాళ్ళు కూడా ఉన్నారు.

ఇంట్లో దిగిన రెండు మూడు రోజుల తరువాత మేడమీద అలజడి మొదలైంది. రాత్రి పూట ఎవరో మనుష్యులు పరిగెడు తున్నట్టు చప్పుళ్ళు వినబడ్డాయి. చాలా మంది కలిసి నడుస్తున్నట్టు, లేదా కబడ్డీ ఆడుతున్నట్టు అనిపించింది. శ్రీరామ్ ఒక లాంతరు, చేతికర్ర తీసుకుని పైకి వెళ్ళారు. కాని అక్కడ ఎవరూ లేరు. చుట్టుపక్కల మేడల మీద కూడా గమనించి కిందకి దిగారు. కొంత సేపయ్యాక మళ్ళీ అదే అలజడి. పక్కవాళ్ళు చెప్పిన

**గురువు అంటే జన్మజన్మకి మీ బాధ్యత తీసుకునే వ్యక్తి**

మాటలు విని మనం ఇక్కడికి రాకపోతే బావుండేది అన్నారు తాయీజి. ఆ దుష్టాత్మలే ఇప్పుడు ఉపద్రవం తెచ్చిపెడు తున్నాయి. ఇక మనం కొత్త ఇల్లు వెతుక్కోవాలి. రేపు పొద్దున్నే కబురుపెట్టు అన్నారు.

తాయీజీ చెప్పడం పూర్తికాగానే పైన మళ్ళీ చప్పుళ్ళు మొదలయ్యాయి. గెలిచాము అన్నట్టు విజయోత్సాహం తెలిసేలా చాలా మంది అరుపులు మొదలైయ్యాయి. ఇలా ఓటమిని అంగీకరించకూడదు అన్నారు శ్రీరామ్. లేకపోతే ఠాకూర్‌జీ, గాయత్రీమాత మనల్నేమంటారు? అన్నారు శ్రీరామ్. దీనికి తాయీజీ జవాబివ్వలేదు. ఉండీ ఉండీ పైనుంచి మళ్ళీ చప్పుళ్ళు వినిపించాయి. ఇక నేను కూడా పైనే తిష్టవేయాలి అంటూ శ్రీరామ్ లేచారు. అసలు మనమంటే పడని వారెవరో తెలుసుకోవాలి.

మళ్ళీ లాంతరు, కర్ర పట్టుకుని పైకెళ్ళారు. తలుపు దగ్గర నిలబడి బిగ్గరగా అన్నారు, “చూడండి. మీరెవరైనా సరే, మాకు ఎలాంటి భయం లేదు. మీరిక్కడ ఉండాలి అనుకుంటే, ఆనందంగా ఉండండి. అంతేకాని విసిగించకండి. మేము మిమ్మల్ని ఇబ్బంది పెట్టం, అలా అని మీ ఉపద్రవాన్ని సహించం కూడా.”

ఎటువైపు నుండి ఏ జవాబూ రాలేదు. శ్రీరామ్ ఆసనం వేసుకుని కూర్చున్నారు. చాలా సేపు నిశ్శబ్దంగా ఉండింది. కాని తరువాత ఎవరో మెల్లిగా నడుచుకుంటూ తన వైపు వస్తున్నట్టు అలికిడి వినిపించింది. శ్రీరామ్ ఆ దిక్కు వైపు పరిశీలనగా చూశారు. దగ్గర వరకూ వచ్చిన ఆ అడుగులు, మనసు మార్చుకున్నాయా అన్నట్టుగా వెనక్కి వెళ్ళిపోయాయి.

శ్రీరామ్ నిశ్శబ్దంగా అలాగే కూర్చున్నారు. పదిహేను నిమిషాల తరువాత కింద నుండి తాయీజీ పిలిచారు. “మా ప్రస్తావన మీకు నచ్చితే శాంతంగా ఉండండి. మీ ముక్తి కోసం మేము ప్రయత్నిస్తాము. గాయత్రీమాతను ప్రార్థించి యజ్ఞము, అనుష్ఠానాలు చేస్తాము. మీకు శాంతి లభించుగాక. మీరింకా ఏమైనా ఆశిస్తుంటే వాటిని కూడా తీరుస్తాము. కాని ఉపద్రవం కలిగించకండి.” అంటూ లేచి వెళ్ళిపోయారు. ఆ రోజు తరువాత మరెప్పుడూ మేడమీద నుండి ఏ అలజడి వినబడలేదు. తరువాతి పౌర్ణమికి మేడ మీదనే ఆ ఆత్మల శాంతి కోసం యజ్ఞం చేశారు. శ్రీరామ్ కుటుంబ సభ్యులతో సహా ఆ ఇంట్లోనే అన్నాళ్ళు బసచేయడం చూసి చుట్టుపక్కలవాళ్ళు ఆశ్చర్యపోయారు.

## స్నేహానికి పరీక్ష

ప్రపంచ యుద్ధం జరుగుతున్న రోజులు. ఆరు సంవత్సరాలుగా జరుగుతున్న ఈ మహాయుద్ధం ఆర్థికవ్యవస్థను దెబ్బతీసింది, పరిశ్రమలు, కర్మాగారాలు మూతపడుతున్నాయి. అఖండజ్యోతి పత్రికను ముద్రించే ప్రెస్ కూడా మూతపడింది. అంతకు ముందు కాగితం ఏర్పాటు చేయడానికి ఇబ్బందైంది. ఏవో తంటాలు పడి కాగితం ఏర్పాటు చేసినా ముద్రించడం కష్టం అయింది. అప్పట్లో మొత్తం మథురలో చిన్న పెద్ద కలిపి 22 ప్రెస్‌లు ఉండేవి. వాటిలో 18 మూతపడ్డాయి. మిగిలిన నాలుగు ప్రెస్‌లలో చాలా పని బాకి ఉంది. వారంతా తమ తమ రోజూవారి వినియోగదారులతో సతమతమవుతూ ఉన్నారు. వారి నుండే డబ్బు రావట్లేదు. అందుకే అవి కూడా ఇబ్బందుల్లో ఉన్నాయి. కొత్త పనులు ఒప్పుకున్నా డబ్బు ముట్టే నమ్మకం లేదు. కాబట్టి ఎవరూ కొత్త పనులు ఒప్పుకోవట్లేదు. ‘అఖండజ్యోతి’ ముద్రణకు ఇబ్బంది మొదలైంది.

ఏదేమైనా పత్రిక సమయానికి అంది తీరాలి. ఇల్లాలు, మిగిలిన ఇంటివారందరితో కూర్చుని కుటుంబ వ్యవహారాలు మాట్లాడేటప్పుడు శ్రీరామ్ దృఢంగా ఒక మాటన్నారు, “ పత్రిక అంటే కాగితాల మీద ముద్రించే ఒక పుస్తకం కాదు. పూజ గదిలో వెలుగుతోందే, ఆ అఖండదీపం వెలుగు అది. ఆ దీపం ఎప్పుడూ వెలుగుతూనే ఉంటుంది, అందులో స్నేహం (తైలం) ఇంకనట్టే, పత్రికలో కూడా స్నేహం నిర్విరామంగా కనిపిస్తూ ఉండాలి.”

ఇంట్లో పిల్లలు, చుట్టుపక్కల పిల్లలతో పాటు అఖండజ్యోతి కార్యాలయానికి వచ్చేవారు కూడా భగవతీదేవిని మాతాజీ అని పిలిచేవారు. “మనం వాత్సల్యపోషణ అనే ధర్మాన్ని నిర్వర్తిస్తున్నాము. అఖండజ్యోతిలో స్నేహాన్ని చూసుకునే బాధ్యత మీరు నాకు అప్పగించారు. అఖండజ్యోతి గురించి కూడా నన్నే ఆలోచించనివ్వండి.” అన్నది మాతాజీ.

ఆవిడ ఆ మాటలంటూనే లేచి గదిలోకి వెళ్ళి, అలమారలో పెట్టిన నగల పెట్టె తీసుకుని వచ్చింది. “ఒక చిన్నపాటి స్వంత ప్రెస్ పెట్టడానికి ఈ నగలు సరిపోవచ్చు. ఎవరైనా షాహుకారు దగ్గర ఈ నగలు కొదవపెట్టి డబ్బు తీసుకోండి. తరువాత ఎప్పుడైనా డబ్బు వస్తే విడిపించుకోవచ్చు.” అన్నారు.

**మీ మనస్సు, మీ వాక్కు, మీ ఆచరణ మీ వశంలోకి రావాలి**

మాతాజీ మాటలు విని శ్రీరామ్ అవాక్కయ్యారు. ప్రస్తావనను కొట్టిపారేసే అవకాశం లేకుండా చెప్పింది. అక్కడికక్కడే కూర్చుని చేత్తో నడిపించే ప్రెస్ మెషిన్ కొనాలని నిర్ణయించారు. ఏర్పాటైన బడ్జెట్‌తో చిన్న ట్రేడిల్ మెషిన్ దొరికితే కొని పత్రికను ముద్రించ వచ్చు. స్నేహం, వాత్సల్యాలు పంచే బాధ్యత పూజగదిలోనూ, జ్ఞానయజ్ఞంలోనూ నువ్వే నిర్వర్తించి చరితార్థురాలివయ్యావు అని శ్రీరామ్ మాతాజీని కొనియాడారు.

చాలా వెతికాక తొంభై రూపాయలకు ఒక చిన్న భారతీయ ట్రెడిల్ మెషిన్ దొరికింది. మామూలుగా అయితే దాని ఖరీదు నాలుగు వందల రూపాయలు ఉండేది. ఎంత డబ్బు అవసరమో అంతే అప్పు దొరికింది. అఖండజ్యోతి కార్యాలయంలో ఒక గదిలో మెషీన్‌ని పెట్టించారు. డబ్బు ఏర్పాటైన కొద్దీ ప్రెస్‌ని డెవలప్ చేయాలని నిశ్చయించారు. అబ్దుల్ అనే కర్మచారిని మెషీన్ మాన్‌గా నియమించారు. మొదటి కాగితం ముద్రించే ముందు కొబ్బరికాయ కొట్టారు. అబ్దుల్ నుదుటి మీద తిలకం దిద్ది, చేతికి కంకణం కట్టి, ఒక రాగి నాణాన్ని లాంఛనంగా ఇచ్చి మొదటి కాగితం ముద్రణ కోసం అందించారు. అప్పుడు పన్నెండు మంది ఉన్నారు. వారిలో ఒకరు, శ్రీరామ్ చాలా ధైర్యం చేశారు అన్నారు. అందరూ పనులు మానుకుంటున్న ఈ సమయంలో శ్రీరామ్ కొత్త పని మొదలుపెట్టారు.

శ్రీరామ్ విన్నారు. వినకపోయినా ఒక మాట అందరికీ చెప్పదల్చుకున్నారు. " ఈ సాహసం మాతాజీ చేసింది. ఎంతటి ఆర్థిక మాంద్యంలో అయినా కుటుంబానికి స్నేహాన్ని, ఆప్యాయతను పంచుతుంది. 'అఖండజ్యోతి' మాతాజీ గారాల బిడ్డ." ఆ రోజు నుంచి 'అఖండజ్యోతి' సమయానికి ముద్రణ అయ్యేంత వరకు చాలా సందర్భాల్లో శ్రీరామ్ ఇదే మాట రక రకాలుగా చెప్పారు. 'నావారితో నా మాట' అనే సంపాద కీయంలో కూడా రాశారు.

*– 'చేతనా కీ శిఖర్ యాత్ర' పుస్తకం నుండి*
*అనువాదం: శ్రీమతి జయలక్ష్మి*

## కోర్కెల విషం

*కామేచ్ఛ పట్ల నియంత్రణను పాటించక విచ్చలవిడిగా ప్రవర్తిస్తే అది మనస్సు, మస్తిష్కాల పట్ల మీద పట్టు సంపాదించి, వ్యక్తిని బానిసగా మార్చి చివరకు సర్వనాశనం చేస్తుంది.*

*మహారాజైన యయాతి గొప్పజ్ఞాని. విద్వాంసుడు. కానీ ఆయన కామానికి దాసుడైనాడు. వ్యక్తి ఈ కామాగ్నిలో ఎంత ఎక్కువ ఆహుతి చేస్తూ ఉంటాడో అది అంతగానూ వృద్ధి చెందుతూ ఉంటుంది. యయాతి విషయంలో కూడా ఇదే జరిగింది. వార్ధక్యం మీదపడి శక్తులన్నీ క్షీణించినా తృప్తి అనేది పొందలేకపోయాడు. చేసుకొన్న సుకృతమంతా కోల్పోయి చివరకు పుత్రుల ముందు దోషిగా నిలబడ్డాడు. పరమార్థ పరాయణుడుగా జీవించే సువర్ణావకాశాన్ని కోల్పోయి మరణానంతరం యుగయుగాల వరకు నిమ్నయోనుల వెంట తిరిగేడు. అయినా ఆయనకు కామమయ జీవితం పట్ల తృప్తి లభించలేదు.*

*పాండురాజు వంటి మహారాజు కూడా ఈ కామం కారణంగానే అకాలమృత్యువు పాలయ్యేడు. శంతనుని వంటి రాజు వార్ధక్యంలో కూడా ఈ కోర్కెను జయించలేక భీష్ముని వంటి ఉత్తమపుత్రుణ్ణి గృహస్థజీవిత పరమార్థం నుండి వంచించేడు. విశ్వామిత్రుని వంటి మహాతపస్వి, ఇంద్రుని వంటి దేవతలు కూడా కామానికి లొంగటం వల్లనే తపోభ్రష్టులు, పాతకులు కావలసి వచ్చింది.*

*"కామం" అనే విషం నిస్సందేహంగా చాలా భయంకరమైది. ఇది ఎవరి శరీరాన్ని ఆక్రమిస్తుందో వారు ఎంతటి వారైనా సరే ఇహపరాలు రెండింటికీ చెడి భ్రష్టులవుతారు. ఉత్కృష్టులు, మహానుభావులకే కామం వల్ల అంతటి దుర్గతి సంభవించినప్పుడు సాధారణ మానవుల సంగతి వేరే చెప్పాలా? కాబట్టి కామం అనే విషానికి గురి కాకుండా సదా అప్రమత్తులుగా ఉండటంలోనే మానవునికి సర్వశుభములు సమకూరుతాయి.*

*– ప్రజ్ఞాపురాణం నుండి*
*అనువాదం: శ్రీమతి గౌరీ సావిత్రి*

**మంచి మార్గాన్ని ఎప్పుడు వదలకండి**

జీవన సాధనకు పావన ప్రేరణ

# శ్రీపాద శిలపై స్వామి వివేకానందుల వారి సంకల్పం

పరివ్రాజకులు స్వామి వివేకానంద దేశంలో విస్తృతంగా పర్యటిస్తున్నారు. సంప్రదాయాలు, ఆచారాలు తలక్రిందులైనాయి, వికృతం అయ్యాయి. భారత వర్షపు ఆత్మ ఈ వికృతులు బరువుతో కృంగి కృశించిపోతోంది. ఈ దుస్థితిని చక్కదిద్దే పని మత రంగానిది. మరి మతం లోపించి పోయిందా? మతం అనే సంజీవనితో నవజీవనాన్ని ప్రదానం చేసే పరివ్రాజకులూ, సన్యాసులూ నశించిపోయారా?

ఇలా ఆలోచిస్తూ ఆయన దక్షిణ భారతంలో కాలినడకన పర్యటిస్తున్నారు. త్రోవలో ఒక మఠం కనపడింది. సాధువులు వస్తూ పోతూ ఉన్నారు. ఆయన మఠంలోపలికి వెళ్ళారు. అక్కడ కొందరు స్వాధ్యాయం చేస్తున్నారు. ఏమి చదువుతున్నారు - అని ఆయన వారిని అడిగారు. "ఉపనిషత్తులు" - అని జవాబు వచ్చింది.

"ఈ జ్ఞానాన్ని జీవితంలో ఆచరణలో పెట్టడానికి మీరు ఏయే కర్మలు చేస్తున్నారు?" - అని ఆయన తిరిగి అడిగారు.

"కర్మ! కర్మల జంజాటంలో మేము ఎందుకు ఇరుక్కోవాలి? దానివల్ల మాకు ప్రయోజనం ఏమిటి?"

"కానీ - వంద సంవత్సరాలు సమర్థంగా జీవించాలనీ, నిరంతరం కర్మలో నిమగ్నం కావాలనీ ఈశావాస్య ఉపనిషత్తు చెపుతోంది కదా! మీరు దాన్ని చదవలేదా?"

జవాబు రాలేదు.

"అన్న వస్త్రాల అవసరాలు ఎలా తీరుతున్నాయి? మీకు?"

ఈ మాత్రం తెలియదా? ఆ పని గృహస్థులది. వారే మా అవసరాలను తీర్చుతారు."

"అందుకు ప్రతిఫలంగా మీరు వారికి ఏమి ఇస్తున్నారు?"

"అసలు ఇచ్చి పుచ్చుకోవడాలతో మాకేమి సంబంధం?"

స్వామి వివేకానంద మరో సాధువుల నివాసానికి వెళ్ళారు. పాలరాతి గచ్చు. విశాలమైన గదులు. పరుపులూ, పట్టె మంచాలు. ఇవన్నీ చూచి ఆయన అక్కడ ఉన్న ఒక సాధువును ఇలా అడిగారు -

"మహాశయా! మీరు ఎప్పుడయినా కార్మికుల వాడలను చూశారా?"

"చూశాము. ఇప్పుడే ఆ వాడల మీదుగా రావలసి వచ్చింది. అంతా కంపు. దుమ్ము ధూళి. ఒక్క క్షణమైనా అక్కడ నిలువలేక పోయాము."

"ఎప్పుడైనా వాళ్ళ ఇళ్ళ నుండి కూడ భిక్ష తీసుకున్నారా?"

"అసలు వారి దగ్గర ఏమైనా ఉంటే కదా ఇవ్వడానికి."

"ఆ ప్రజల బాధనూ, పేదరికాన్ని తొలగించాలని మీకు ఎప్పుడయినా అనిపించిందా?"

"ప్రాపంచిక మాయాజాలంలో చిక్కుకున్న ఈ జీవులు తమ తమ పాపాలకు శిక్ష అనుభవిస్తున్నారు. వారలా అనుభవించడమే మంచిది."

"ఏమిటి? ఇదే సన్యాసమా? మానవ సేవకై స్వీకరించబడిన పవిత్ర వ్రతం ఇంతగా భ్రష్టు పట్టిందా! సాహసవంతులుగా, సేవావ్రతులుగా, సృజన సైనికులుగా, అనుశాసనబద్ధులుగా ఉండవలసిన ఈ వ్రతశీలుర సముదాయం ఇలా మూఢుల, అకర్మణ్యుల, విలాసప్రియుల గుంపుగా తయారయిందేమిటి?" - అని స్వామీజీ ఉద్విగ్నులు అయ్యారు. ఆయన మనస్సు ఉడికిపోతోంది.

అలా తిరుగుతూ తిరుగుతూ ఆయన కన్యాకుమారి చేరారు. అర్ధరాత్రి. ఎగసిపడుతున్న సముద్ర తరంగాలు. ఆయన ఆ తరంగాలను చీల్చుతూ ఒక విశాలమైన శిల వద్దకు చేరారు. ఆదిశక్తి నవసృజన కోసమై తపస్సు చేసిన స్థలం అది. ఆమె పుత్రుడే ఇప్పుడు సమాజం యొక్క నవసృజన కోసమై ధ్యానంలో మునిగిపోయాడు.

ఆయన మాటలలోనే -

"పరమేశ్వరుణ్ణి కాక, భారతవర్షపు ఆత్మను ధ్యానించాను. సమాజంలోని కోట్లాది మనుష్యులను ధ్యానించాను.

**చిన్ముద్ర ప్రాణాయామానికి మొదటి మెట్టు**

"ఆ ధ్యానంలో నుండి నాలో నవ సంకల్పం పెల్లుబికింది – పరివ్రాజకుల సంప్రదాయాన్ని తిరిగి నెలకొల్పవలసి ఉంది. సుశిక్షితులు, అనుశాసన బద్ధులు, కర్మవీరులు అయిన వ్యక్తుల దళం నిర్మాణం కావాలి. వారు పల్లె పల్లెకు వెళ్ళాలి. ఇంటింటికీ వెళ్ళి ప్రజలను మేల్కొల్పాలి. ఆ వ్యక్తుల స్వరాలలో మానవతా కర్తవ్యం ప్రతిబింబించాలి. వారు నవ భారత నిర్మాణానికి అంకితం కావాలి. అలా ఒక నవ భారతం ఉదయించాలి. నాగలి పుచ్చుకుని రైతు కుటుంబాల నుండి, కుమ్మరుల, కమ్మరుల, మత్స్యకారుల, మాల మాదిగల గుడిసెల నుండి. దుకాణాల నుండి. కార్ఖానాల నుండి. గిరుల నుండి. వనాల నుండి వెలువడిన మానవ కళేబరాలు దర్శనమిస్తున్నాయి. ఇదీ మన ముందున్న నవ భారతం! వీరిని సంస్కరించడం ద్వారా, వీరికి సేవచేయడం ద్వారా పాపాలన్నింటికీ ప్రాయశ్చిత్తం జరుగుతుంది."

కన్యాకుమారిలోని శిలపై ఆయన చేసిన సంకల్పం రామకృష్ణ మఠంగా రూపుదిద్దుకున్నది. జీవుడిని శివుడుగా పరిగణించి అతడి సేవకు అంకితమయ్యే సృజన సేన నిర్మాణం అయింది. వ్రతధారులు, కర్మవీరులు అయిన వ్యక్తులతో నిర్మాణ మయింది ఆ సేన. సన్యాసం యొక్క నిజమైన స్వరూపం వెలికివచ్చింది. సేవ అందుకోవడానికి కాక సేవ అందించ డానికే సన్యాసం ఉన్నదని చూపడానికి. జ్ఞానాన్ని సంపాదించి, ఇంటింటికి వెళ్ళి దాన్ని పంచడానికి. ఈ మహాకార్యంలో కష్టాలు ఎదురయినా, ఆకలితో ఉండవలసి వచ్చినా, అవమానా లను భరించవలసి వచ్చినా – వాటిని ఆనందంగా స్వీకరించ డానికి.

సమాజానికి కాలకల్ప చికిత్స అలాంటి ఆలోచనా విధానం ఆధారంగానే సాధ్యపడుతుంది. మానవాళిని ఆరాధించే సన్యాసులు – వానప్రస్థులు – పరివ్రాజకులు – సమయదాతలు – సమాజ సేవకులు అందుకు ఉద్యమించాలి. ధర్మ – అధ్యాత్మ లను ప్రగతిశీలంగా మలచి, వాటికి కొత్త ఊపిరి పోయాలి.

ఇదే నిజమైన పరివ్రాజకత్వం. ఇదే నిజమైన సన్యాస ధర్మం. మానవ జీవనం ఈ భావ గంగలో స్నానం చేయాలి. సామాజిక కర్తవ్య నిర్వహణకు అంకితం కావాలి. యుగావసరం ఇది. స్వంత మోక్షం కోసం కాక – విశ్వహితం కోసం కార్య శూరత జీవితానికి ధ్యేయం కావాలి.

స్వామి వివేకానంద ఆనాడు శ్రీపాద శిలపై చేసిన దివ్య సంకల్పం ఆచరణ రూపాన్ని ధరించాలి.


## యుగశక్తి గాయత్రి

**విడి ప్రతి రూ।। 15/-** **సం।। చందా రూ।। 150/-**

**3 సం।। చందా రూ।। 420/-** **10 సం।। చందా రూ।। 1300/-**

చందా రుసుమును ఇతర SBI బ్రాంచీల నుండి మా ఎకౌంట్‌కు చెక్ ద్వారా ఉచితంగా ట్రాన్స్‌ఫర్ చేయవచ్చు. ఇతర బ్యాంకుల నుండి కూడా NEFT ద్వారా ఉచితంగా డబ్బును పంపించవచ్చు. Cheque, Draft, Payable at Hyderabad ద్వారా కూడా డబ్బును పంపించవచ్చు. తరువాత బ్యాంక్ చలానా కాపీని మాకు పూర్తి వివరములతో పంపించగలరు. మా ఎకౌంట్‌లోని ఇతర బ్యాంకుల నుండి క్యాష్‌గా పంపినప్పుడు అదనంగా అదనంగా రూ. 50/- కలిపి పంపవలసి ఉంటుంది. M.O. ద్వారా కూడా డబ్బులు పంపించవచ్చును. అలా పంపించినప్పుడు మీ వివరములు ఈ క్రింది నెంబర్లకు ఫోన్‌చేసి తెలియజేయగలరు.

ఖాతాపేరు: **శ్రీ వేదమాత గాయత్రీ ట్రస్టు** బ్యాంకు పేరు: **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఎర్రగడ్డ శాఖ, హైదరాబాద్**

ఖాతా నెం.: **32506416087** IFSC Code: **SBIN-0013272**



**"శ్రీ వేదమాత గాయత్రీ ట్రస్టు"**

**గాయత్రీ చేతనా కేంద్రము,** హెచ్.పి. రోడ్, మూసాపేట, అశ్విని హౌస్ దగ్గర, హైదరాబాదు – 500018.

ఫోన్: 040–23700722, సెల్: 9949111175


**దయగల హృదయమే దైవ మందిరం**

గురుదేవుల అమృతవాణి

# సాధన ద్వారా సిద్ధి : నా అనుభవ సారం

సాధన, సిద్ధి ఒకదానితో ఒకటి ముడిపడి ఉన్నాయి. నాటడానికి, కోయడానికి మధ్య ఉన్న సంబంధం వంటిది ఆ సంబంధం.

అయితే విత్తనం నాటడంతో సరిపోదు. నీరు పోయాలి. ఎరువు పెట్టాలి. మేము సాధన అనే విత్తనాన్ని నాటాము. నీరు, ఎరువు కూడా అందించాము. ఎలా? నేను మీకు నా జీవితంలోని రెండు సంఘటనలను వినిపిస్తాను.

### మాలవ్యాజీ బోధన

మొదటి సంఘటన ఇది. నేను పది సంవత్సరాల బాలుడుగా ఉన్నప్పుడు మా తండ్రిగారు నన్ను మాలవ్యాజీ వద్దకు హిందూ విశ్వవిద్యాలయానికి తీసుకు వెళ్ళారు. మాలవ్యాజీ నాకు దీక్షా సంస్కారం నిర్వహించారు. ఆయన నాకు గాయత్రీ మంత్రం ఇచ్చారు. యజ్ఞోపవీతాన్ని నా చేత ధరింపజేశారు. అపుడాయన ఒక ముఖ్య విషయాన్ని నాకు చెప్పారు. ఇప్పటికీ నాకది గుర్తుంది. ఆ మాట ఇది –

"గాయత్రి కామధేనువు. బ్రాహ్మణులకు మాత్రమే కామ ధేనువు. కామధేనువు స్వర్గనరకంలోని ఒక ఆవు. దాని పాలు త్రాగి దేవతలు ముసలితనం, చావు లేనివారు అయినారు. కనుక బ్రాహ్మణుడుగా తయారుకావాలి. సగటు పౌరుని వలె జీవిస్తూ, మిగిలిన సమయాన్ని సమాజం కోసం అర్పిస్తూ, జ్ఞానంలో ఆలోచనలో లీనమవుతూ స్వార్థాన్ని పరమార్థంగా మార్చే వ్యక్తియే బ్రాహ్మణుడు."

నేనీ విషయాన్ని చక్కగా అర్థం చేసుకున్నాను. తండ్రిగారిని, మాలవ్యాజీని అడిగి మరిన్ని వివరాలు తెలుసుకుని సంతృప్తి పొందాను. ఈ విషయం నా మనస్సులో బండరాయిలా స్థిరపడిపోయింది.

నేను గాయత్రీ మంత్రాన్ని జపించసాగాను. జపంతోపాటు – నేను బ్రాహ్మణుడుగా మారాలి అని సంకల్పం చేసుకున్నాను. నిరంతరం అదే మనసులో మెదిలేది.

దాని ఫలితం ఏమిటి? అయిదు సంవత్సరాలలో నాలో బ్రాహ్మణత్వం ఎంతగా వికసించిందంటే – మరో గురువు మా ఇంటికి వచ్చారు. అప్పుడు నా వయస్సు 15 సంవత్సరాలు. ఇది నా జీవితంలోని రెండవ సంఘటన.

### నాలుగు వస్తువులను దేవుడికి ఇవ్వు

గురువు స్వయంగా మా ఇంటికి వచ్చారు. ఆయనను వెదుకుతూ మేము వెళ్ళలేదు. గురువు వెదకుతూ స్వయంగా వస్తాడు. గురువును వెదకడం దండుగ. ఎందుకంటే – పాత్రత వికసించినంతవరకు ఏ గురువూ రాడు. కాయ పచ్చిగా ఉంటే, దాన్ని తినడానికి ఏ పక్షీ రాదు. కాయ బాగా పండి సువాసన వ్యాపించగానే, ఎక్కడ నుంచి వస్తాయో – పక్షులు వచ్చేస్తాయి. ఆ పండును తింటాయి.

నేను బ్రాహ్మణత్వ జీవితం గడిపాను. అందుకు ప్రతిఫలంగా నా గురువు సూక్ష్మ శరీరంలో నా వద్దకు వచ్చారు. ఆయన ఇలా అన్నారు – గాయత్రిలోని మిగతా భాగాన్ని మేము నీకు నేర్పుతాము.

ఆయన ఇంకా ఇలా అన్నారు – గాయత్రీ మంత్రం అదే. దానితోపాటు మరో సూత్రం ఉంది – విత్తడం, కోసుకోవడం.

దాని అర్థం ఏమిటి?

నీ వద్ద ఉన్న దాన్ని భగవంతుని పొలంలో విత్తనంలా నాటడం మొదలుపెట్టు. అది వందరెట్లు అయి నీకు తిరిగి వస్తూ ఉంటుంది. ఒక ధాన్యపు గింజ నాటుతాము. వంద ధాన్యపు గింజలు కోతకు వస్తాయి. నీవు నాటడం, కోయడం మొదలుపెట్టు.

ఎక్కడ – అని నేను అడిగాను.

భగవంతుని పొలంలో – అని ఆయన జవాబిచ్చారు. భగవంతుని పొలం ఎక్కడ ఉంది – అని నేను అడిగాను.

ఆయన ఇలా చెప్పారు –

ప్రాణాయామంలో ఎక్కువ శక్తి రావాలంటే నీటిని అధికంగా తీసుకోవాలి

సమాజమంతా భగవంతుని విరాట్ రూపమే. ఎవ్వరూ ఇంతవరకు భగవంతుడిని కళ్ళతో చూడలేదు. ఎందుకంటే – ఆయన నిరాకారుడు, సర్వవ్యాపి. ఆయనను ఎలా చూడగలుగుతాము? మంటను చూడగలుగుతాము. వేడిమిని ఎలా చూస్తాము? గాలిని ఎలా చూడగలుగుతాము? భగవంతుడిని చూడలేము. అనుభూతి పొందగలము. నీవు భగవంతుని పొలంలో నాటడం మొదలుపెట్టు, అద్భుతం జరుగుతుందో జరగదో చూడు.

నేనిలా అన్నాను – నా వద్ద ఏమీ లేదు – ఈ లాల్చీ, పంచ తప్ప.

ఆయన ఇలా అన్నారు – నీవు భగవంతుని ఇంటి నుండి తీసుకువచ్చిన వస్తువులు మూడు ఉన్నాయి. ఒకటి నీ కార్యశూరతతో సంపాదించినది. ఈ జన్మలో సంపాదించింది కావచ్చు. గత జన్మ సంపాదన కావచ్చు. నాలుగు వస్తువులు నీ వద్ద ఉన్నాయి – నీ శరీరం, దానితో కలసి ఉన్న మూడు వస్తువులు – సమయం, శ్రమ, బుద్ధి, నాల్గవది నీ సంపద. వీటన్నింటినీ భగవంతుని కోసం వినియోగించు. వినియోగిస్తే – అవి వంద రెట్లు పెరిగి నీ వద్దకు తిరిగి వస్తూ ఉండడాన్ని నీవు చూస్తావు.

సూక్ష్మ శరీరధారి అయిన ఆ గురువుగారి మాటను నేను అమలుచేయసాగాను.

### సేవ ద్వారానే జీవన క్షాళన

మనల్ని మనం పరిశుద్ధం, పవిత్రం చేసుకోవడానికై, జీవితాన్ని క్షాళన చేసుకోవడానికి – సేవ చేయవలసి ఉంటుంది. పరోపకారం, పుణ్యం – ఇవి లేకుండా జీవన క్షాళన సాధ్య పడదు. సేవ చేయనిదే ఏ సాధనా సఫలం కాదు.

### సేవయే మా పూజ

ప్రాచీన ఋషుల జీవనాలు ఆధారంగా – మేము మా జీవితాన్ని సేవకు వినియోగించాము. చేసే పూజను రాత్రి నిద్రకు ముందు, ఉదయం సూర్యోదయానికి ముందు చేశాము. సూర్యోదయం నుండి సూర్యాస్తమయం వరకు మేము సమాజ సేవలో లీనమై ఉంటూ వచ్చాము. ఇదే మా భజన. ఇదే మా పూజ.

గురువుగారు చెప్పిన ప్రకారం – మేము మా నాలుగు సంపదలను సమాజమనే పొలంలో నాటాము.

సమయాన్ని మేము సమాజం కోసం వినియోగించాము. శ్రమను అందుకే వినియోగించాము. మా చెమటలో ఒక్క బొట్టు కూడా వ్యాపారంలో, డబ్బు సంపాదించడంలో ఖర్చు కాలేదు. మా బుద్ధి ఎన్నడూ మోసం చేయలేదు. దొంగతనం చేయలేదు. లోకకళ్యాణం ఎలా జరగాలి, సమాజంలో సత్ ప్రవృత్తులను ఎలా పెంపొందించాలి – అని మాత్రమే మా బుద్ధి ఆలోచిస్తూ వచ్చింది.

ఈ మూడు వస్తువులను నాటడం వల్ల మాకు ఏమి లభించింది?

### పెరిగి తిరిగి వచ్చిన సమయం

సమయాన్ని మేము సరిగా ఉపయోగించాము. ఫలితంగా మేము దాన్ని అయిదు రెట్లు పెంచాము. మా జీవితపు జమా ఖర్చులు లెక్కవేయండి. ఒంటరిగా ఎంత పెద్ద సంస్థను మేము నిర్మాణం చేశామో చూడండి. 24 లక్షల పురశ్చరణలను పూర్తిచేశాము. మా శరీరం బరువుకన్న హెచ్చు బరువుగల సాహిత్యాన్ని వ్రాసి ఉంచాము. అయిదుగురు మనుషులు నిరంతరం రోజుకు ఎనిమిది గంటలు పనిచేస్తే జరిగే పనిని మేము ప్రతిరోజూ చేశాము. మా సమయం అయిదు వందల రెట్లు పెరిగి మా వద్దకు తిరిగి వచ్చింది. కొద్దిపాటి జీవితంలో మేము చేసి చూపిన పని రెండువందల సంవత్సరాలలో సైతం జరగదు.

### మా శ్రమ, సేవ, ప్రేమ

ప్రజల సుఖం కోసం మేము శ్రమించాము. మా ఇంటి నుంచి వట్టి చేతులతో తిరిగి వెళ్ళినవారు లేరు. వీరి ఇంటికి వచ్చినవారెవరూ ఆకలితో, దప్పికతో, మందూ మాకు తీసుకోకుండా తిరిగివెళ్ళలేదు – అని ప్రతి వ్యక్తీ చెప్పేవాడు. ఎందుకంటే – మేము సేవ చేస్తాము.

సేవ అంటే ప్రేమ. ప్రేమ అంటే సేవ. మేము జీవితమంతా ఇతరులకు సేవ చేశాము. జీవితమంతా ప్రేమను పంచాము. ప్రతిఫలంగా ప్రేమను చూరగొన్నాము. మా జీవితం ప్రేమతో పొంగిపొరలింది.

**నియమం గల జీవనమే నిత్య సుందరం**

లక్షలాది వ్యక్తులు మా సంకేతం ప్రకారం నడుస్తున్నారు. మా ఉపన్యాసాల ఫలితం కాదిది. మేము ప్రేమను పంచినందు వల్ల కలిగిన ఫలితం ఇది. ప్రతిఫలంగా మేము ప్రేమను చూరగొన్న మాటా నిజమే.

### యుగ పరివర్తనకు పథకం వేసింది మా బుద్ధి

మా బుద్ధి ఎంతగా పెరిగిందంటే – మేము లక్షలాది వ్యక్తుల వక్రబుద్ధిని సరిచేశాము. మేము ఎమ్.ఎ. ప్యాసు కాలేదు. డిగ్రీలు పొందలేదు. అయితే మేము ప్లానింగ్ చేస్తాము. వ్యూహ రచన చేస్తాము. సమాజం మొత్తాన్ని, ప్రపంచం మొత్తాన్ని కాయకల్ప చికిత్స చేసేందుకై వ్యూహ రచన చేస్తాము. ఏ కమిషనూ చేయలేని ప్లానింగ్ చేస్తాము.

మేము సాహిత్యాన్ని సృష్టించాము. వేద పురణాదులపై భాష్యాలు రచించాము. మా బుద్ధి ఎంత పెద్ద పెద్ద సార్థక పథకాలను రూపొందించిందో చూడండి. మా బుద్ధి ఏ దశలో పనిచేస్తోందో చూడండి. మొత్తం యుగం యొక్క నవ నిర్మాణం ఎలా జరగాలో మా బుద్ధి ఆలోచించింది. ఆ పని చేస్తుంది కూడా.

### మా ఆస్తి అంతా సమాజానికే

నాల్గవది మా సంపద. మా వద్ద ధనం ఎక్కడిది? ధనాన్ని మేము సంపాదించలేదు. మేము పూర్వ జన్మలో సంపాదించిన దాన్ని మా తండ్రిగారు వదిలివెళ్ళారు. 2000 బిఘాల పొలం ఉండేది మాకు. సమాజ సేవలో అడుగుపెట్టేటప్పుడు మేము మా పిల్లలను ఇలా అడిగాము – పిత్రార్జితం కనుక చట్టరీత్యా దీని మీద మీకు కూడ హక్కు ఉంది. ఈ హక్కును మీరు వదులుకోవాలని మేము కోరుతున్నాము. ఎందుకంటే – ఈ చట్టం చోరుల ద్వారా తయారయినది, చోరుల కోసం తయారయినది. నైతిక చట్టం ఇందుకు భిన్నమైనది. ఈ ఆస్తిని సమాజానికి ఇవ్వాలి. మీ అభిప్రాయం చెప్పండి.

పిల్లలిద్దరూ ఇలా అన్నారు – నాన్నగారూ! మీరు మమ్మల్ని చదివించారు. మమ్మల్ని సమర్థులను చేశారు. ఇక మాకు ఒక్క పైసా కూడా వద్దు.

మేము ఆ పొలాన్ని అంతనూ దానం చేశాము. నా భార్య నగలు కూడా అమ్ముడైనాయి. వాయిదాలుగా ఇస్తూ వచ్చాము. మొదట మా గ్రామంలోని స్కూలుకు ఇచ్చాము. అది ఇప్పుడు జూనియర్ కాలేజి అయింది. ఆ తర్వాత మేము గాయత్రీ తపోభూమికి ఇచ్చాము. దానికి ఇతరులు కూడా డబ్బు ఇచ్చారు. అయితే మొదటి విరాళం మాది.

మీరు శాంతికుంజ్ చూశారు. బ్రహ్మవర్చస్ చూశారు. 2400 శక్తిపీఠాలను చూశారు. కోట్ల రూపాయలు ఖరీదు చేసే భవనాలు అవి.

ఎంత ధనాన్ని మేము భగవంతుని పొలానికి ఇచ్చామో, అది ఎన్ని రెట్లు పెరిగిందో దీన్నిబట్టి మీరు అంచనా వేయగలుగుతారు.

మేము మథురలో సహస్ర కుండీయ యజ్ఞం చేశాము. ఇక్కడి రోజువారీ ఖర్చును కూడ మీరు అంచనా వేయండి. రోజూ లక్షల రూపాయలు ఖర్చవుతున్నాయని మీకు తెలుస్తుంది. ఇదంతా ఎక్కడ నుంచి వచ్చిందో తెలియదు.

మనిషి ముందు చేయిచాపము – అని మేము ప్రతిజ్ఞ చేశాము. అయితే భగవంతుడు మాకు అంతా ఇస్తూ వచ్చాడు. మేము మనిషినీ అడగలేదు, భగవంతుడిని అడగలేదు.

ఇందుకు ఫలితం ఏమంటే – మేము నాటిన దాని కన్న ఎంతో హెచ్చుగా కోసుకున్నాము. సాధన ద్వారా అందవలసిన సిద్ధి మాకు అందుతూ వచ్చింది. ఇకముందు మాట ఏమిటని మీరు అడగవచ్చు.

మా శరీరం ఉన్నంతవరకూ వ్యక్తికోసమే కాక సమాజం కోసం మా కణ కణమూ అర్పిస్తాము. మా సంకల్పం ఇది.

సాధన ద్వారా సిద్ధి అనే సిద్ధాంతం ఉపాసన, సాధన, ఆరాధన అనే మూడు సూత్రాలపై అమలు జరిగింది.

ఈ మూడూ ఏమిటి? ఇవి పొలం, ఎరువు, నీరు.

మేము జీవితమంతా ఈ సూత్రాలనూ అమలు చేశాము. దాని ఫలితం మా ముందు ఉంది. దీనినే మీ జీవితంలో చూడగోరితే – మీరు ఈ ప్రయోగం చేయవచ్చు. మీ సాధన సిద్ధిగా ఫలించిందో లేదో ఆ తర్వాత మాకు చెప్పండి.

*(1984 ఏప్రిల్ 21న సూక్ష్మీకరణ సాధన సమయంలో ఇచ్చిన సందేశం నుండి)*

**బార్లీ నీళ్ళు ప్రాణశక్తిని పెంచుతాయి**

మాతా భగవతీదేవిశర్మ దివ్యచరిత్ర-7

# యుగశక్తి ప్రాణప్రతిష్ఠ గాయత్రీ తపోభూమిలో



గాయత్రీ తపోభూమి నిర్మాణము చేయవలెననే మూల ప్రేరణ మాతాజీ అంతఃకరణములో అంకురించింది. ఒకరోజు ప్రొద్దున్న ధ్యానం యొక్క భావ దశలో ఆమె జగన్మాత **'యుగశక్తి గాయత్రీ'** రూపంలో ఒక మందిరంలో ఉన్నట్లు దర్శించింది. అనేకమంది మాత యొక్క పూజ, అర్చనా చేస్తున్నారు. తద్వారా ఆ తల్లి నుండి ప్రజ్ఞ, మేధ, సద్బుద్ధి లతో పాటు తమ కష్టముల నుండి ముక్తి చెందే వరదానాలు కూడా పొందుతున్నారు. జగదాంబ యొక్క ఈ మందిరంలో ఇంకొక విశేషము మాతాజీ తన ధ్యానంలో గమనించారు. ఈ మందిరము ఇతర సామాన్య మందిరముల వలె కేవలము పూజ, అర్చనా జరిగే స్థలం కాదు. ఇక్కడనుండి లోకహితము కోరే అనేక కార్యక్రమాల సంచాలన జరుగుతున్నది. సద్జ్ఞానం యొక్క లెక్కలేనన్ని ధారలు "ధియో యోనః ప్రచోదయాత్" సందేశము ప్రసారితము చేస్తూ భువనవ్యాప్త మగుచున్నవి. ఇక్కడనుండే భగవాన్ మహాకాలుడు తన యుగ ప్రత్యావర్తన ప్రక్రియ యొక్క శుభారంభము చేయుచున్నారు. ఈ అద్భుత అనుభవంలో మునిగియున్న మాతాజీ ఆరోజు సాధన నుండి కొంచెము ఆలస్యంగా బయటికి వచ్చింది.

సాధనానంతరము తన నిత్యనియమానుసారము ఆమె ఇంటి మరియు అఖండజ్యోతి కార్యాలయంలోని ముఖ్యమైన పనులు యథావిధిగా నిర్వర్తించింది. ఆ తరువాత పరిజనుల నుండి వచ్చిన ఉత్తరములు చదివి వాటికి జవాబిచ్చే కార్యక్రమము మొదలైంది. ఈ పని పరమపూజ్య గురుదేవులు మాతాజీ కలిసి చేసేవారు. మధ్యలో కొన్ని మాటలు కూడా మాట్లాడుకునేవారు. ఆ రోజు ఉత్తరం విప్పుతూ మాతాజీ తన అనుభూతులను కూడ గురుదేవులకు చెప్పింది. మాతాజీ మాటలు విన్న తరువాత పరమపూజ్య గురుదేవులిలా అన్నారు. ఇవాళ నాకు కూడా సాధన చేస్తున్నప్పుడు నా మార్గదర్శకుని నుండి ఇలాంటి సందేశమే వచ్చింది. ఈ సందేశానుసారము దేశము యొక్క విభిన్న భాగాల నుండి అనేకమంది సాధకులు వచ్చి నిజమైన ఆధ్యాత్మిక సాధన చేయగలిగేటటువంటి ఒక కేంద్రము స్థాపించవలసి ఉన్నది. వారికి ఆధ్యాత్మిక తత్త్వదర్శనము యొక్క నిజమైన స్వరూపము అనుభూతిలోకి రావాలి. అంత మహత్తర కార్యము ప్రారంభించడానికే భగవంతుడు మనల్ని పృథ్వీమీదకి పంపాడు.

మాతాజీ మరియు గురుదేవుల మాటల లోని సారము ఒకటే. తమ మాటలయ్యాక ఒకరినొకరు చూసుకుని పనిలో నిమగ్న మయ్యారు. ఆరోజు నుంచీ గాయత్రీ తపోభూమి నిర్మాణ సంకల్పము సక్రియము అయినది. దాని కొరకు కావలసిన భూమిని వెతకటము మొదలుపెట్టారు. ఇంట్లో అప్పుడు రూ. 6,000/-లు మాత్రమే ఉన్నవి. వాటిని ఉపయోగించి భూమిని కొనుగోలు చేసే ఆలోచన చేశారు. అప్పుడు మథురలో కిశోరి రమణ కళాశాలను ఆనుకొని జీర్ణావస్థలో ఉన్న ఒక గాయత్రీ మందిరము ఉండేది. అది కొంచెము ఎత్తైన ప్రదేశంలో ఉండటము వలన గ్రామస్థులు దీనిని "గాయత్రీ టీలా" అనేవారు. కొందరు దీనిని కొనమని సలహా ఇచ్చారు. కానీ కుదరలేదు. ఎందుకంటే అది ఎత్తైన ప్రదేశంలో ఉండటమే కాక క్రిందనుంచి చాలా కోసుగా ఉన్నది. పైన ఉన్న స్థలము చాలా స్వల్పము. ఈ కారణం వలన ఆ స్థలము తీసుకొన బడలేదు.

భూమి కొనుగోలు చేయుటకు "మండి రాందాస్"లో కూడా చాలా ప్రయత్నాలు చేశారు. కానీ ఎక్కడా దొరకలేదు. నెలల తరబడి చేసే ఈ ప్రయత్నాలు సానుకూలమవకపోవటం వలన మాతాజీ తను కూడా ఖాళీ ప్రదేశము వెదుకుటకు ప్రయత్నించింది. ఒకటి రెండు రోజులు ఈవిధంగా ప్రయత్నించడంలోనే ఆమెకు ఒకచోటనుండి ప్రకాశపుంజము బయటికి రావటము కనిపించింది. ఆ స్థలము యొక్క ఆధ్యాత్మిక స్పందనలు ఆమెకు తన అంతశ్చేతనలో అనుభవంలోకి వచ్చాయి. ఒకరోజు గురుదేవులతో పాటు బయటికి వెళ్ళినప్పుడు ఆమెకు ఈ భూమి ప్రత్యక్షంగా కనిపించింది. ఈ స్థలము మథుర నుండి సుమారు 1 కిలోమీటరు దూరంలో మథుర - బృందావనం మార్గంలో ఉన్నది. అప్పుడు అక్కడ ఒక బావి, హాలు మరియు ఒక వరండా ఉండేది. ఈ స్థలము రోడ్డుకి చాలా దగ్గరగా ఉన్నది. మాతాజీ ఈ స్థలమును గురుదేవులకు చూపించి తన ధ్యానానుభూతిని వివరించినప్పుడు గురుదేవులు కొంతసేపు కళ్ళు మూసుకుని భావసమాధిలోకి వెళ్ళారు. భావ సమాధి నుండి బయటికి వచ్చాక ఇలా అన్నారు. "మీరు సత్యమునే చెప్పుచున్నారు. ఈ స్థలము ఒకప్పుడు మహర్షి దుర్వాసుని తపోభూమి. ఇప్పటికీ ఆయన తపస్సు యొక్క ప్రభావమున్నది. ఈ భూమి

**సంపద నిత్యం శ్రమించేవాడి దగ్గరకు వస్తుంది**

మన కార్యక్రమాలకు సరిపోతుంది." ఒకప్పుడు బాల్యంలో ఆయన ఈ స్థలమునకు వచ్చారుకూడా.

దీనిని కొనుగోలు చేయుటకు అవసరమైన ప్రయత్నాలు చేయబడినవి. ఎవరి పేరుమీద ఆ కాగితమున్నదో అతను సులభంగానే రాజీ అయినాడు. కొద్దిరోజులలో అవసరమైన ప్రభుత్వ క్రియాకలాపాలు పూర్తిచేసుకుని భూమిని రిజిస్టరు చేయించారు. ఈవిధంగా భూమి యొక్క సమస్య తీరిన తరువాత క్రొత్త సమస్య వచ్చిపడింది. భూమిని కొన్న తరువాత వారి దగ్గిర ఒక్క చిల్లిగవ్వ కూడా లేదు. అక్కడ ఏదైనా కట్టి దానిని ఉపయోగించుకొనుటకు ధనము అత్యంత అవసరము. తపోమూర్తి గురుదేవులు ఇతరులను అడగటంకానీ; తన అవసరములు అందరికీ తెలుపుటకానీ ఆయన తపోనియమ ములకు విరుద్ధములు. ఆకాలంలో కూడా ఆయనను తెలిసి గుర్తించి ఆయన మీద శ్రద్ధ, నిష్ఠ మరియు భక్తి ఉన్నవారు చాలామంది ఉండేవారు. ఆయన కనుసైగ చేస్తేచాలు ధనరాశి ఆయన కాళ్ళమీద వచ్చిపడేది. కానీ ఇది ఆయన తపోనిష్ఠ, జీవన మర్యాదలకు విరుద్ధము. కానీ ధనము అవసరమేకదా!!

ఈ అవసరమును మాతాజీ కూడ గమనించుచున్నది. ఆమె కొద్దిసేపు ఆలోచించి ఒక్కక్షణం ఆలస్యము చేయకుండా తన దగ్గరున్న అన్ని నగలు మరియు డబ్బు గురుదేవుల చరణములపై పెట్టింది. ఏమీ చెప్పకుండ, ఏవిధమైన సంకేతమూ ఇవ్వకుండా, ఏవిధమైన మాటా లేకుండా మౌనంగా మాతాజీ తన సర్వస్వము ఇచ్చివేసింది. గురుదేవులు ఒక్కసారి నెమ్మదిగా "మీరిలా ఎందుకు చేస్తున్నారు? ఏదోవిధంగా ధనం యొక్క వ్యవస్థ జరుగుతుంది కదా!" అని అన్నారు. గురుదేవుల ఈ మాట విన్న మాతాజీ ఏమీ అనలేదు. ఆమె కన్నులలో నీరు తిరిగింది. ఆమె యొక్క భావసంవేదన చూచి గురుదేవులు ఏమీ అనలేకపోయారు. మౌనంగా మాతాజీ సమర్పించిన ఈ నిధిని స్వీకరించారు. గాయత్రీ తపోభూమి నిర్మాణము మరియు గాయత్రీ పరివార్ సంఘటన కొరకు మాతాజీ యొక్క ఈ అంశదానం అపూర్వము.

సాధారణ స్త్రీలలో తమ ఆభూషణముల మీద విశేషమైన మోహము చూస్తూ ఉంటాము. వయసుతో పాటు ఈ మోహము పెరుగుతుందే తప్ప తగ్గదు. మొదట తమకొరకు ఆతరువాత కూతురు లేక కోడలు కొఱకు నగలు చేయించటము జరుగుతూ ఉంటుంది. ఈ ప్రక్రియ ఎక్కడా ఆగదు. జరుగుతూనే ఉంటుంది. కానీ మాతాజీ స్త్రీ యొక్క సహజ బలహీనతను వదులుకొని అత్యంత సాధారణముగా ఈ అద్భుత కార్యాన్ని చేసి చూపించింది. ఆమె ఇలా ఎందుకు చేయగలిగిందంటే – నిజమైన అందం నగల వలన కాక వ్యక్తిత్వంలో ఉంటుంది అనే సత్యం తరచితరచి లోతుగా తెలుసుకొన్నది. ఈ సత్యాన్ని గుర్తించిన మాతాజీ ఆరోజు తన నగలను ఇచ్చివేయుటయే కాక అప్పటినుండి బహుమూల్య వస్త్రములను కూడా ధరించటము మానివేశారు. ఈవిధంగా ఆంతరికమేకాక బాహ్యతపశ్చర్య యొక్క అన్ని నియమములను పాటించడానికి సంకల్పించారు.

ఆక్షణములో వనవాసం చేస్తూ శ్రీరామచంద్రమూర్తితో పాటు సీతమ్మతల్లి వెళ్ళుటకు తపస్వీ వేషము ధరించిందా! అనిపించెను. ఏ కళ్ళు ఈ దృశ్యాన్ని చూశాయో అవి ధన్యమై పోయాయి. ఎవరు భావజగత్తులో ఈక్షణములో ఈ దివ్య దృశ్యమును సాక్షాత్కరించుకుంటున్నారో వారిమీద కూడా మాతా భగవతి మరియు శ్రీరాముల యొక్క అద్భుతమైన కృప ఉంటుంది. తపోనిరతులైన ఈ ఋషియుగ్మం యొక్క సంకల్పము రూపుదాల్చుచున్నది. గాయత్రీ తపోభూమి తన స్వరూపము పొందుచున్నది. దీనియొక్క ఊర్జాకేంద్ర రూపంగా యుగశక్తి మాతా గాయత్రీ మందిరం మాతాజీ తన ధ్యాన స్థితిలో ఎలా చూసెనో అలాగే నిర్మించబడింది. యుగశక్తి ప్రాణప్రతిష్ఠకి ముందు మాతాజీ తన ఆరాధ్యునితో కలిసి విశేష సాధనలలో సంలగ్నమై ఉండెను. ఈ శుభఘడియలలో 2400 తీర్థములలోని నీరు మరియు 2400 పవిత్ర స్థలముల నుండి రజము (మట్టి) తీసుకురాబడింది. అంతేకాక రహస్యముగా కొన్ని దివ్య ప్రక్రియలు చేయబడ్డాయి. తద్వారా జగన్మాత చేతన ఈ మహామందిరములో నిరంతరము జాగృతంగా ఉండి, ఈ స్థానము యొక్క అమోఘ ప్రభావము అందరికీ దీర్ఘ కాలము అనుభవంలోకి వస్తూ ఉన్నది. మందిర నిర్మాణముతో పాటు మిగతా అన్ని కార్యక్రమములు, సంచాలనా వ్యవస్థ కూడా అక్కడనుంచే చేయబడినది. పవిత్ర యజ్ఞశాలలో దివ్య అగ్ని స్థాపించబడినది. సాధనా శిబిరాలతో పాటు అనేక ప్రణాళికలు అక్కడి నుంచే నిర్వహించబడుచున్నవి. సుదూర ప్రాంతముల నుండి ప్రజలు రావటము మొదలిడిరి. ఎవరు ఇక్కడికి వచ్చినా వారందరి సామూహిక పరిచయము ఒక్కటే. వీరందరూ మాతాజీ పిల్లలు. వీరందరి మనస్సులు తమ తల్లి కొరకు ఆరాటపడుచున్నవి. వీరందరి ప్రాణములు తమ తల్లిని ఆర్తితో పిలుచుచున్నవి. తల్లి ప్రేమ, మమత్వము, వాత్సల్యము అయస్కాంతము వలె వారినిక్కడికి ఆకర్షించుచున్నవి. మాతాజీ కూడా తమ పిల్లలకు సుసంస్కారములను ఇచ్చుటకు సంసిద్ధురాలైంది. తన పిల్లల చేతనత్వము ఉత్తరోత్తరా నిర్మలము, పవిత్రము, పరిష్కృతమగుటకు ఆమె నిరంతరము ప్రయత్నించుచున్నది. దానికొరకేది అవసరమో ఆమె నిరంతరము దానినే చేస్తుండేవాడు.

*– అనువాదం: డా॥ మారెళ్ళ శ్రీరామకృష్ణ*

**మనస్సు మారకపోతే ఏమి ఉపయోగం ఉండదు**

గురుదేవుల అమృతవాణి

# జీవన సాధనకు మూలసూత్రాలు

## సద్గుణాల వికాసం

వ్యక్తిత్వ వికాసం సద్గుణాల వికాసంపై ఆధారపడి ఉంది. ప్రతి మనిషి తన వ్యక్తిత్వాన్ని బలోపేతం చేసుకోగలుగుతాడు. ఆధ్యాత్మిక జీవితంలో, ప్రాపంచిక జీవితంలో సాఫల్యానికి ఆధారం వ్యక్తిత్వ సంపద. సాఫల్యానికి ధనం చాలదు; ఇతరుల సహకారము చాలదు. ఇవి అవసరమే. అయితే, వ్యక్తివద్ద ఉన్న వజ్రాయుధం, వ్యక్తి యొక్క వైభవ గరిమ అతడి వ్యక్తిత్వమే. వ్యక్తిత్వాన్ని వికసింపజేసుకుంటే – వ్యక్తి ఉజ్జ్వల భవిష్యత్తు మార్గంలో సగం దూరం సాగినట్లే.

## అనాగరికత నుండి నాగరికతకు

జీవన–సాధన అంటే అర్థం – తన గుణ, కర్మ, స్వభావాలను సంస్కరించుకోవడం. వాస్తవానికి – మనిషి 84 లక్షల జీవరాశుల జన్మలు ఎత్తుతూ ఎత్తుతూ ఆ ప్రాణులన్నింటిలోని దుష్ట సంస్కారాలను తనలోపల ప్రోగుచేసుకున్నాడు. ఇవి మనిషి జీవితానికి అవసరం కావు. పైగా హాని కలిగించేవి. అయినా ఆవి స్వభావంలో అంతర్భాగాలు అయిపోయాయి. మనం మనుషులం అయినా, పశు సంస్కారాల నుండి ప్రేరణ పొందుతున్నాం. పశు ప్రవృత్తులను మన జీవితాలలో ఆచరణలో పెడుతున్నాం. ఈ అనాగరికతను తొలగించడం, నాగరికతనూ, సువ్యవస్థనూ మనలో వికసింపజేయడం, జన్మ జన్మల దుష్ట సంస్కారాలను నిర్మూలించడం, మానవోచితమైన స్వభావాన్ని అలవరచుకోవడం – ఇదే సాధన అంటే. ఎద్దును నాగలికి కట్టడానికీ, గుర్రాన్ని బండికి కట్టడానికీ వాటి యజమానులు అనుసరించే సంస్కరణ పద్ధతులను మనం దుష్ట సంస్కారాల పట్ల అమలు చేయవలసి ఉంటుంది. ముడి లోహాలను నిప్పులో కరిగించి, వాటిని శుద్ధిచేసి నగలను తయారుచేస్తారు. అలాగే మనం ముడి జీవితాన్ని కరిగించి దాన్ని సభ్యంగా, సంస్కారయుక్తంగా, ఆయుధంగా రూపు దిద్దవలసి ఉంటుంది.

## సాధన నుండి సిద్ధి

జీవన–సాధన కోసమై మనం ప్రతిరోజు ఆత్మ పరీక్ష జరుపుకోవాలి. మన స్వభావంలోని లోపాలను వెదికి పట్టుకోవాలి. వాటిని తొలగించడానికై నడుం బిగించాలి. మనల్ని మనం నిర్మాణం చేసుకోవడానికి ముందంజవేయాలి. ఆత్మవికాసం ఇందులో ఒక భాగం.

మనం మన వ్యక్తిగత పరిధికి పరిమితం కాకూడదు. మనం 'అహం' నూ, మన స్వార్థపరత్వాన్ని, మన ప్రయోజనాన్ని విశాల దృష్టితో పంచిపెట్టాలి. ఇతరుల దుఃఖాలు మన దుఃఖాలు కావాలి. ఇతరుల సుఖాలను చూచి మనం సుఖపడాలి. ఇలాంటి ప్రవృత్తులను మనం వికసింపజేసుకోవాలి. అప్పుడే మన జీవన సాధన సఫలం అవుతుంది. సాధన నుండి సిద్ధి లభిస్తుంది.

## మీ దృక్పథాన్ని మార్చుకోండి

మీరు మీ దృక్పథాన్ని మార్చుకోండి. పరివర్తన జరగవలసింది మీ దృష్టికోణంలో.

శరీరం కోసం కాక – ఆత్మకోసం మీరు జీవించండి. మీరు శరీరం కాదు – ఆత్మగానే మీరు లక్షలాది కోట్లాది సంవత్సరాలు జీవించి ఉంటారు. శరీరం మీరు తొడుక్కునే, కప్పుకునే బట్టవంటిది. మీరు మిమ్మల్ని శరీర ప్రధానులుగా పరిగణించకండి; ఆత్మ ప్రధానులుగా పరిగణించుకోండి. ఆత్మ కళ్యాణానికి ప్రాధాన్యం ఇవ్వండి.

శరీరాన్ని ఉపయోగించవలసిందే. కనుక దానిని బ్రతికించి ఉంచాలి. శరీరపు అవసరాలను తీర్చాలి.

కాని శరీరం కోసం జీవించకండి. అన్నం తినవలసిందే. అయితే అన్నం కోసం బ్రతకకండి. బ్రతకడానికి అన్నం కావాలి.

మీరు మీ దృక్పథాన్ని మార్చుకుంటే – ఆత్మోన్నతికీ, ఆత్మ కళ్యాణానికీ ఉపకరించే అనేక మార్గాలు మీకు కనిపిస్తాయి; మీ సమస్యలు అనేకం పరిష్కారం అవుతాయి.

**ఇతరులను బాధపెడితే అదే తిరిగి నీకు వస్తుంది**

యజమానిగా కాక–తోటమాలిగా అప్పుడు మీరు వ్యవహ రిస్తారు. వ్యక్తిగత, కుటుంబ, సామాజిక జీవనాలపట్ల మీ దృక్పథాన్ని మీరు మార్చుకోండి.

### సాధన నుండి సిద్ధి

జీవితానికి గొప్ప విలువ ఉంది. జీవితం లక్షల రూపాయల విలువైనది, కోట్ల రూపాయల విలువైనది. జీవితం విలువ ఏమిటో తెలుసుకున్న మనిషి తులసీదాసు. వాసనల పట్ల, వాంఛల పట్ల వ్యామోహం చెందినప్పుడు ఆయనకు హైరాన హైరానగా ఉండేది, చికాకు చికాకుగా ఉండేది. దానితో తన మనస్సును భగవద్ భక్తిపై కేంద్రీకరించారు. ఆయన భక్తి మా భక్తి లాంటిది. మీ భక్తి లాంటిది కాదు. మనకయితే – మాల ఇటు తిరుగుతుంది, మనసు అటు తిరుగుతుంది; ఇక్కడ భజన చేస్తూ ఉంటాం. తల అటు ఊగుతూ ఉంటుంది. మరి అది భక్తి అవుతుందా? అది ఉపాసన అవుతుందా?

తులసీదాసు భక్తి ఎలాంటిదంటే – అది రామచంద్ర మూర్తిని పట్టుకునే వరకు విశ్రమించలేదు.

### ఉదాత్త ఆదర్శాలవైపు పురోగమించండి

సాదా జీవితం, ఉన్నత ఆలోచన – అనే సిద్ధాంతాన్ని మీరు అమలు జరపండి. సాదాగా జీవిస్తే మీ కొరతలన్నీ నశించిపోతాయి; ఉదాత్త ఆలోచలను గ్రహించి మీరు ఇక్కడ నుండి వెళితే – మీ వద్ద ఇప్పుడు ఉన్న సాధనాలతోనే మీరు ప్రజలకు సాయపడగలుగుతారు, సేవ చేయగలుగుతారు.

మీరు ఇతరులకు సేవచేయకపోవచ్చు. అయినా ఇంటిలో కూర్చుని ఉదాత్తమైన ఆలోచనలు చేస్తూ ఉండండి. ఉదాత్తమైన భావనలు చేస్తూ ఉండండి. ఉదాత్తమైన పథకాలు వేస్తూ ఉండండి. మిమ్మల్ని మీరు ఉదాత్త ఆశయాలలో ముంచి ఉంచగలిగితే – అదయినా చిన్న విషయమేమీ కాదు.

మీరు ఇలా కూడా చేయండి. మీరు మీ దుర్నీతిని, దుష్టబుద్ధిని వదులుకోండి. నరకాన్ని వదులుకోండి. పతనాన్ని వదులుకోండి. ఉన్నతివైపు పయనించండి ప్రారంభించండి. స్వర్గాన్ని మీ లక్ష్యంగా చేసుకోండి. మీ అడుగు స్వర్గం వైపు, ముక్తివైపు వేయండి.

ముక్తి అంటే అర్థం – భవబంధనాల నుండి విముక్తి, లోభమోహాల నుండి విముక్తి.

స్వర్గం వైపు పయనించడం అంటే అర్థం – మనిషికి శాంతిని ఇచ్చేవీ, శ్రేయస్సును ఇచ్చేవీ, సంతృప్తిని ఇచ్చేవీ అయిన ఆదర్శాలవైపు, సిద్ధాంతాలవైపు ముందడుగు వేయడం.

మీరు మిమ్మల్ని మార్చుకోండి. మీ దారిని మార్చుకోండి. మీ గుణాలను మార్చుకోండి. మీ ఆలోచనా విధానాన్ని మార్చుకోండి.

### మీతో మీరే జరపాలి మహాభారత యుద్ధాన్ని

ఆధ్యాత్మిక రంగంలో మొట్టమొదట ఒక పని చేయవలసి ఉంటుంది. మహాభారత యుద్ధం జరపవలసి ఉంటుంది, ఎవరితో పోరాడాలి? మీ మనస్సుతో పోరాడాలి.

ఈ మనస్సు ఎంతో జిత్తులమారిది. మనస్సుతో జరిపిన పోరాటంలో గెలుపు సాధిస్తే – ముల్లోకాలనూ జయించినట్లే.

మనల్ని మనం జయిస్తే, మన మనస్సును అదుపు చేస్తే, మీ మనస్సును మీ ఇష్ట ప్రకారం నడిపితే – అద్భుతం జరుగు తుంది. అప్పుడు మీరు ఎవరవుతారు? మనస్వి అవుతారు. సంత్ అవుతారు. దేవత అవుతారు.

తమతో తాము పోరాడేవారిని, తమ మనస్సును నియం త్రించిన వారిని, తమ ఇంద్రియాలను అదుపుచేసిన వారిని, జన్మ జన్మాంతరాల దుష్ట సంస్కారాలను నిర్మూలించిన వారిని మేము మనస్వులని పిలుస్తాము. తన జీవితాన్ని నిర్ణయించుకున్న వ్యక్తి, తన జీవితపు దిశను సరిచేసుకున్న వ్యక్తి మనస్వి అవుతాడు. తన మనస్సుకూ, మెదడుకూ ఏది చేయాలో ఏది చేయకూడదో సలహా ఇచ్చే వ్యక్తి మనస్వి అవుతాడు. 'సాదా జీవితం, ఉన్నత ఆలోచన' – అనే ఉదాత్త సిద్ధాంతాన్ని తన జీవితంలో ప్రతిబింబించే వ్యక్తి మనస్వి అవుతాడు. ఉన్నత ఆలోచన రావాలంటే సాదా జీవితం గడపాలి. మనస్వి మాత్రమే తన జీవితాన్ని మార్చుకోగలుగుతాడు, సమయాన్ని, యుగాన్ని మార్చగలుగుతాడు.

*(వివిధ ప్రవచనాల నుండి)*

**ఇతరులకు సహాయం చేస్తే నీకు సహాయం అవసరం అయినప్పుడు అందుతుంది**

# భావితరాలకు భగవద్గీత

**గీకారం త్యాగరూపం స్యాత్, తత్త్వబోధం తకారకమ్ ।**
**గీతావాక్యమిదం తత్త్వం, జ్ఞేయం సర్వముముక్షుభిః ॥**

"గీత" అంటే భగవద్గీత "గీ" అంటే త్యాగము "త" అంటే తత్త్వజ్ఞానం అన్న నిర్వచనాన్ని ప్రతి ఒక్కరు అర్థం చేసుకోవాలి. లౌకికపరమైన కోరికలను అదుపు చేయడం త్యాగంగా మానవజన్మకు పరిపూర్ణతనిచ్చే మార్గాన్ని తత్త్వజ్ఞానముగా తెలిపే అద్భుత వ్యక్తి వికాస గ్రంథమే భగవద్గీత.

**గీతా, గంగాచ గాయత్రీ గోవిందేతి హృదిస్థితే ।**
**చతుర్గకార సంయుక్తే, పునర్జన్మ న విద్యతే ॥**

గీత ఔన్నత్యాన్ని, గంగానది పవిత్రను గాయత్రీమంత్ర విశిష్టతను, గోవర్ధన పర్వతాన్ని చిటికిన వ్రేలుపై నిలిపి గోవుల రక్షణను, గోపాలుర రక్షణ బాధ్యతను స్వీకరించిన గోవిందుని (శ్రీకృష్ణుని) మహత్వాన్ని హృదయంలో నిలుపుకున్న వ్యక్తి పరిపూర్ణుడవుతాడు.

భగవంతుడు అర్జునునకు నిరాశను తొలగించి, పట్టుదలను పెంచి, కార్యదక్షతను బోధించే వ్యక్తిత్వ వికాస గ్రంథం భగవద్గీత. అంతేగాని కేవలం విషాద సమయంలో (ఎవరైనా మరణించినపుడు) వినే విషాద గ్రంథంగా పరిగణించడం తగదు.

18 అధ్యాయాలు 701 శ్లోకాలలో శ్రీకృష్ణ ముఖత వేద వ్యాసులవారు వెలువరించిన ఆధ్యాత్మిక, ఆర్ష ధర్మ విశ్లేషణ గ్రంథం.

మొదటి అధ్యాయం 'అర్జున విషాదయోగం' లో మొదటి శ్లోకం

**ధర్మక్షేత్రే కురుక్షేత్రే సమవేతాయుయుత్సవః ।**
**మామకాః పాండవాశ్చైవ కిమకుర్వత సంజయ ॥**

ధృతరాష్ట్రుడు శారీరకంగానే కాకుండా మానసికంగా కూడా అంధుడేనని, అతని విపరీత పుత్రప్రేమ కురువంశనాశనానికే దారి తీసిందని వేదవ్యాసులవారు వివరించారు.

"మామకాః" అనడం ద్వారా "నా కుమారులు" – పాండవా (పాండవులు) ఏ విధంగా యుద్ధం చేస్తున్నారో తెలుసుకునే ఉద్దేశ్యంతో తన సోదరుని (పాండురాజు) కుమారులను వేరేవారిగా (అన్యులుగా) పేర్కొనడంలోనే అతని దుర్బుద్ధి తెలుస్తోంది కేవలం భౌతికంగా భీష్ముడు, ద్రోణుడు వంటి మహావీరులు బలం ఉందన్న గర్వం, సంఖ్యాపరంగా 11 అక్షౌహిణుల సైన్యబలం ఉందన్న అజ్ఞానం, పాండవుల ధర్మనిరతిని, శ్రీకృష్ణుల వారి సహాయాన్ని కూడా తక్కువ అంచనా వేసి పుత్రులను అదుపుచేయకపోవడం వల్ల వంశనాశనం జరుగుతుందన్న సత్యాన్ని తల్లిదండ్రులందరికీ ఒక గుణపాఠంగా "అతి ప్రేమ వలదు – సంతానం పట్ల అతి వాత్సల్యం వల్ల అనర్థాలు జరుగుతాయి" అన్న వ్యక్తిత్వ వికాస సత్యాన్ని తెలుపుతుంది భగవద్గీత.

"క్షేత్రే క్షేత్రే ధర్మం కురు" అనే సత్యాన్ని తెల్పుతూ, కార్యక్షేత్రం లోనూ, హృదయక్షేత్రంలోనూ ధర్మ ఆచరణకు ప్రాధాన్యం ఇవ్వాలని, అపుడే మానవజన్మ తరిస్తుందని వివరి స్తోంది భగవద్గీత.

అటువంటి దుష్టులతో సన్నిహితంగా ఉంటే భీష్ముడు ద్రోణుడు, వంటి మహామహులుగా అర్థాంతరంగా తనువు చాలించారు. దుష్టులకు సన్నిహితంగా మెలిగితే, అది పాముతో స్నేహం చేయడం లాంటిదే అన్న జీవన సత్యాలను తెలుపు తోంది భగవద్గీత.

ఇటువంటి ఎన్నో జీవన సూత్రాలను అందించే మహత్తర మానవీయ సందేశ గ్రంథం భగవద్గీత. అటువంటి భగవద్గీత లోని మరికొన్ని అంశాలను వచ్చే వ్యాసంలో తెలుసుకుందాం.

– సాధన నరసింహాచార్య

## పండుగలు

**అక్టోబర్ 2017**

| | |
|---|---|
| 02-10-2017 | మహాత్మాగాంధీ జయంతి |
| 19-10-2017 | దీపావళి |

**నవంబర్ 2017**

| | |
|---|---|
| 04-11-2017 | కార్తీక పౌర్ణమి / గురునానక్ జయంతి |
| 14-11-2017 | బాలల దినోత్సవం |

**ఎవరికి ఏది పెట్టినా మనం తినేదే ఇవ్వాలి**

# సూక్తి సుధా కలశం - సుమతి శతకం

"సుమతీ" అనే మకుటంతో బద్దెన కవి రచించిన "సుమతీ శతకం" అనే జీవన సత్యాలను మరెన్నో నైతిక సూత్రాలను వివరిస్తూ మంచి నడవడి కల్గిన వ్యక్తి తీర్దిదిద్దే అమృత రస కలశం.

కందంలో మకరందాన్నందించే అందమైన పద్యాల పాల వెల్లి సుమతీ శతకం.

*శ్రీరాముని దయచేతను ।*
*నారూఢిగ సకల జనులు నౌరాయనగా*
*ధారాళమైన నీతులు*
*నోరూరగ జవులు పుట్టు నుడివెద సుమతీ ॥*

'శ్రీ' కారంతో ఆరంభించడం ఆనవాయితిగా మాత్రమే కాక శ్రీరాముడు వంటి ఆదర్శపురుషుడు, నైతికతకు, నిబద్ధతకు ప్రతిరూపమైన ధర్మప్రదీపకుని దయతో, బద్దెనకవి కొన్ని నైతిక విలువలతో కూడిన నీతులను అందించాలన్న తపనతో 'సుమతీ' అన్న మకుటంతో శతకాన్ని ఆరంభించాడు. ఆ సూక్తులు అందరి ప్రశంసలను అందుకునే రీతిలో చిరకాలం సమాజంలో మార్గదర్శక సూత్రాలుగా నిల్చిపోతాయి.

ఈ నీతులు అత్యంత మధురంగా, హృద్యంగా అలరిస్తాయి. మళ్ళీ మళ్ళీ వినాలనిపించే సూక్తులు 'సుమతీ' శతకంగా ప్రాచుర్యం పొందాయి. శ్రీరామునిలా పితృవాక్యపాలన, ఏక పత్నీ వ్రతాచరణ, పక్షులకు 'తండ్రి స్నేహితుడు, జటాయువు) అంత్యక్రియలు నిర్వహించడం వంటి సంస్కారాన్ని అలవర్చు కోవాలన్న సందేశం 'శ్రీరాముని' అన్న పద ప్రయోగం ద్వారా తెలియజేశాడు.

ఈ రచన కేవలం ఆ శ్రీరాముని దయ వల్ల మాత్రమే కలిగినదన్న కవి వాక్కు పోతనగారి "పలికెడిది భాగవతమట– పలికించెడివాడు రామభద్రుండట" అన్న కవితా పంక్తులను గుర్తుకు తెస్తూ, ఆ బద్దెన కవి వినయ, విధేయతలకు నమస్కరించే సంస్కారాన్ని కల్గిస్తుంది.

రెండవ పద్యంలో

*అక్కఱకు రాని చుట్టము ।*
*మ్రొక్కిన వరమీని వేల్పు, మోహరమున, దా*
*నెక్కిన బాఱని గుఱ్ఱము*
*గ్రక్కున విడువంగ వలయుఁగదరా సుమతీ!*

ఎటువంటి గ్రామంలో మనం నివసించాలంటే....

1. శుభాశుభ సమయములలో, కష్టనష్టాలలో మనకు తోడుగా, నీడగా ఉంటూ నైతిక బలాన్నందించే ఆప్తులు, మిత్రులు బంధువులు ఉండే గ్రామంలో మాత్రమే నివసించాలి. అటువంటి వారు లేనపుడు అక్కడ ఉండడం మంచిది కాదు.
2. నిత్యం మొక్కుతూ, ఆ దేవుడు ఎప్పటికైనా కరుణిస్తాడన్న నమ్మకంతో పూజలు చేసే భక్తుల నమ్మకాలను వమ్ము చేసే స్థితులు ఉన్నప్పుడు ఆ దేవునిపై కేవలం నమ్మకం పెట్టుకుని, మిగిలిన భారాన్ని ఆ దేవునిపైనే ఉంచి, కర్తవ్య పాలన చెయ్యాలి. అంతేకానీ ఆ దేవుణ్ణే నమ్ముకుని, కర్తవ్యాన్ని విస్మరించడం అమాయకత్వం.
3. గుఱ్ఱమును ఎక్కి స్వారీ చేయాలనుకున్నప్పుడు, ఆ గుఱ్ఱం కదలలేని స్థితిలో, పరుగెత్తలేని స్థితిలో ఉంటే, ఆ గుఱ్ఱాన్ని వదిలి వేరే గుఱ్ఱంపై పయనించాలి. అంతేకానీ ఆ గుఱ్ఱంపై వల్లమాలిన అభిమానంతో అక్కడే ఉంటే, కార్యసిద్ధి కలుగదు.

ఈవిధంగా బంధుమిత్రులతో వ్యవహరించవలసిన తీరు, భక్తి విషయంలో అనుసరించవలసిన మార్గాన్ని, యుద్ధం చేసేటప్పుడు ఆచరించవలసిన వ్యూహాత్మక విషయాలను తెలిపిన బద్దెన కవి యదార్థ మార్గదర్శిగా తలచి, ఆ బోధలను మన జీవితానికి అన్వయించుకొన్నప్పుడే ఈ శతకానికి సార్థకత కలుగుతుంది.

– సాధన నరసింహాచార్య

**ఇతరులకు మనం వదిలేసినది పెట్టకూడదు**

# ప్రజ్ఞా పరిజనులకు ఏడు మహావ్రతాలు

ప్రజ్ఞాపరిజనులు ఆత్మకళ్యాణం, లోక కళ్యాణం అనే రెండు బాధ్యతలను నిర్వహించాలి. ఇందుకోసమై వారు తమ వ్యక్తిత్వాలను మరింత పవిత్రంగా, తీక్షణంగా, క్రమబద్ధంగా తీర్చిదిద్దుకోవాలి. కొన్ని సద్గుణాలను పెంపొందించుకోవడానికి నిరంతరం కృషి జరపాలి. ఆ గుణాలు ఇవి –

## 1. లక్ష్యం, ఆలోచనా విధానం

పరమేశ్వరుడు ప్రసాదించిన అద్భుత బహుమతిగా జీవితాన్ని పరిగణించాలి. సృష్టికర్త నిర్మించిన విశ్వమనే ఉద్యానవనాన్ని మరింత సంస్కృతీయుతంగా రూపుదిద్దడం జీవిత లక్ష్యం. ఈ కృషిలో ఆత్మ కళ్యాణం, లోక కళ్యాణం రెండూ సిద్ధిస్తాయి.

మహా మానవులము కావాలనే ఆకాంక్ష మనలో పెంపొందాలి. వాసన–తృష్ణల, లోభ–మోహాల భవబంధనాలలో చిక్కుకోవద్దు. సదాశయాలనే ఆకాశంలో సత్ ప్రవృత్తులనే రెక్కలను చాచాలి. జీవన ముక్తులవలె పరమలక్ష్యసాధనకు ఉద్యమించాలి. వెనుదిరిగి చూడవద్దు. వర్తమానాన్ని సంబాళించండి. భవిష్యత్తు గురించి ఆలోచించండి.

జ్ఞానయోగిలా ఆలోచించండి. కర్మయోగిలా కార్యశూరత చూపండి. భక్తియోగిలా సహృదయతను వర్షించండి. పతన పరాభవాలను జయించడానికి ఈ లక్షణాలను వినియోగించండి.

ఉదయం నిద్రలేవగానే – ఈరోజు క్రొత్త జన్మ అని ఆలోచించాలి. రాత్రి నిద్రిస్తూనే – ఒక రాత్రి మరణం అని ఆలోచించాలి. ఆ అవకాశాన్ని మహత్తరంగా సద్వినియోగపరచడానికై నిండు హృదయంతో నిర్ణయాలు తీసుకోవాలి. మహాప్రజ్ఞ యొక్క అవతరణలో మీరు భాగస్వాములు కావాలి. ప్రజ్ఞా ఉద్యమంలో పాల్గొనాలి. ప్రతిరోజూ కనీసం మూడు మాలల గాయత్రీ జపం, సవితా ధ్యానం శ్రద్ధగా చేయాలి. ఇందులో తేడా రాకూడదు.

## 2. శ్రమించే లక్షణం

సమయమే జీవితం. కనుక – ప్రతి క్షణం క్రమబద్ధమైన విధులలో శ్రమించాలి. సోమరితనాన్ని, నిర్లక్ష్యాన్ని శత్రువులుగా పరిగణించాలి. వాటిని దరిజేరనివ్వకూడదు. ఈ విషయంలో అలవాట్లను స్వయంగా మార్చుకోవాలి. ఉదాసీనంగా, ఉపేక్షతో, నెమ్మదిగా, అర్థమనస్కంగా పని జరగడం లేదు కదా అని నిశితంగా పరిశీలించాలి. పనిలో తగు తత్పరతనూ, స్ఫూర్తినీ కనబరచాలి. సమయం, శ్రమ, ఏకాగ్రతల ద్వారానే పని మెరుగవుతుంది, సఫలమవుతుంది.

ఏ పనినీ చిన్నపనిగా పరిగణించకండి. చేపట్టిన పనిని సమయానికి, సక్రమంగా, యావచ్ఛక్తినీ ఉపయోగించి నిర్వహించడం ప్రతిష్ఠకు సంబంధించిన విషయంగా పరిగణించండి. తీరిక దొరికితే – మరొకరు పని చెప్తారని ఎదురు చూడకండి, స్వయంగా పనిని వెదకండి. పరిసరాలలోని అవ్యవస్థను తొలగించే పని ఎక్కడయినా పుష్కలంగా దొరుకుతుంది. పనిలో ఉత్సాహం చూపడం, ముందుకు దూసుకుపోవడం – ఇవి ప్రగతికి కొలబద్ధలు.

## 3. సువ్యవస్థ

సౌందర్యాన్ని ఉపాసించండి. పరిశుభ్రత, నిరాడంబరత, మంచి అభిరుచి – వీటి సమ్మేళనమే సౌందర్యం. మన శరీరం, బట్టలు, నివాసం, కార్యక్షేత్రం – వీటిలో మురికి, అందవికారం, అస్తవ్యస్తత ఉన్నామేమో నిశితంగా పరిశీలించండి. వాటిని వెనువెంటనే తొలగించండి – వాయిదా వేయకుండా.

సహచరులకు సువ్యవస్థనూ, క్రమబద్ధతనూ అలవరచండి. ఈ పని వినయంగా, సద్భావనతో చేయండి. తప్పులు ఎన్నడం వల్ల, వ్యంగ్యం వల్ల కటుత్వం ఏర్పడుతుంది. రాత్రి త్వరగా నిద్రించాలి. ఉదయం త్వరగా నిద్రలేవాలి. డైరీ వ్రాయాలి. మన సమయం, శ్రమ, ఆలోచన, ధనం, ప్రభావం సద్వినియోగం అవుతున్నాయా, దుర్వినియోగం అవుతున్నాయా, అసలు వినియోగం కావడం లేదా అనే విషయాలను వివరంగా నమోదు చేయాలి. అవ్యసవ్థను వెదకి, దానిని సాహసంతో తొలగించాలి. అలవాట్లను సమీక్షించాలి. వాటిని మరింత ప్రగతిశీలంగా మలచాలి.

పథకం ప్రకారం పనిచేయాలి. ఆయా సంఘటనలను అన్ని కోణాలనుండీ పరిశీలించాలి. మార్పులను గురించి

శ్వాసే భగవంతుడు

ఆలోచించాలి. సాధనాలను సమీకరించాలి. సహకారాన్ని పొందాలి. ఇవే వ్యవస్థాబుద్ధిలోని అంతర్భాగాలు. వ్యవస్థ పట్ల ఈ శ్రద్ధ స్థాయిని పెంచుతుంది, గౌరవాన్ని అందిస్తుంది, సాఫల్యాన్ని సాధిస్తుంది.

## 4. శిష్టాచారం

ఇతరులను గౌరవించడం, మాటలో వ్యవహారణలో వినయం – ఇదే శిష్టాచారం. ఈ సత్ప్రవృత్తిని మన స్వభావంలో అంతర్భాగం చేసుకోవాలి. విచ్చలవిడితనం తగదు. విశృంఖ లత్వం పతనానికి దారితీస్తుంది. ఇతరుల విమర్శలకు తావిస్తుంది. ఎప్పుడయినా విశృంఖలత్వం తలెత్తితే – మిమ్మల్ని మీరు శిక్షించుకోవాలి.

కలుసుకున్నప్పుడు, వీడ్కోలు సమయంలో శిష్టాచారాన్ని పాటించాలి. మనస్సును ఆహ్లాదకరంగా ఉంచుకోవాలి. చిరునవ్వు నవ్వడం అలవరచుకోవాలి. అలసటను కాని, ఉదాసీనతను కాని కనబడనివ్వకూడదు. తక్కువ మాట్లాడు. పెత్తనం చెలాయించకు. 'నేను' కు బదులు 'మనమంతా' శబ్దాన్ని వాడాలి. తాబేదారు పని చేయకు. అయితే సజ్జనుల పట్ల సముచితమైన సద్ వ్యవహారణలో లోటు రానీయకు. ఆవేశం, ఉద్వేగం, కర్కశత్వం, దిగులు, పొలికేకలు తగవు. చెప్పవలసింది ప్రశాంతంగా, మర్యాదగా చెప్పాలి. తిట్ట కూడదు. కోపగించకూడదు. శిష్టాచారానికి భంగం కలుగకుండా ఎదుటి వ్యక్తిని సంస్కరించాలి. తొందరపాటు నిర్ణయాలు తగవు. వాస్తవాలను వివరించడానికి ప్రయత్నించాలి. మంచి చెడులను బేరీజువేసి నిర్ణయాలు తీసుకోవాలి.

పౌర బాధ్యతలను నిర్వహించాలి. సామాజికపరమైన కట్టుబాట్లను పాటించాలి. విమర్శించవద్దు. వ్యంగ్య బాణాలు విసరవద్దు. నిందించవద్దు. సంస్కరణ అవసరమైనప్పుడు ఆత్మీయతతో ఆ పని చేయాలి. లాభనష్టాలను వివరించాలి. సలహా ఇవ్వాలి.

## 5. సంయమనం

శ్రమ, సమయం, ఆలోచన, ధనం, ప్రతిభ–అనే మన సామర్థ్యాల ప్రాముఖ్యాన్ని గుర్తించాలి. వాటిని సద్వినియోగ పరచాలి. వాటిలో ఒక కణమయినా వృథాకాకూడదు. వృథా చేయడం ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసుకోవడమే.

ఇంద్రియ సంయమనాన్ని పాటించాలి. జిహ్వా చాపల్యాన్ని వదులుకోవాలి. కాముక చింతన వల్ల కలిగే హానిని గుర్తించాలి. దినచర్యను నిర్ణయించుకోవాలి. దాన్ని అక్షరాలా పాటించాలి. ఒళ్ళు దాచుకోవద్దు. సోమరితనం తగదు. స్వాధ్యాయాన్ని అలవాటు చేసుకోవాలి. ఆత్మ–నిర్మాణ యోజనను తయారు చేయడానికై మనస్సును చింతన–మననములలో నిమగ్నం చేయాలి. దురాలోచన కలుగగానే – దానితో పోరాడడానికై సదాలోచనల సేవను సన్నద్ధం చేయాలి. రోజూ జమా ఖర్చులు వ్రాయాలి. అయితే, మంచి పనుల విషయంలో పిసినారితనం తగదు. కూడబెట్టవద్దు. అయితే, ఆదాయం కన్న ఖర్చు తక్కువగా ఉండాలి. కొంత మిగల్చాలి. అప్పు చేయడం అలవాటు కాకూడదు. సంపర్క క్షేత్రంలో దుష్ట ప్రవృత్తులు తగ్గేందుకూ, సత్ప్రవృత్తులు పెరిగేందుకూ మీ ప్రభావం ఉపయోగపడాలి. 'సాదా జీవితం – ఉదాత్త ఆలోచన' – అనే సూత్రాన్ని అనుక్షణం గుర్తుంచుకోవాలి. విలాసాల, ఆడంబరాల జోలికి పోవద్దు. వాటివల్ల వ్యక్తిత్వం దిగజారుతుంది. అనుకరించేవారు పతనమవుతారు.

అలవాటయిన దుష్ట సంస్కారాలను వెదకి పట్టుకోవాలి. సంకల్పశక్తితో వాటిని నిర్మూలించాలి. ఈ పనిలో కఠోరతను చూపడం, మనస్సును అదుపుచేయడం, ప్రతికూలతను సహించడం – ఇదే తపస్సు. తపస్సు ద్వారా, సంయమనం ద్వారా మనిషి శక్తిశాలి అవుతాడు.

## 6. ఉదారత, ఆత్మీయత

ఆత్మనిర్మాణం కోసం అంతర్ముఖుడవు కావాలి. లోచూపు అలవరచుకోవాలి. అయితే ఏకాకివి కాకూడదు. కలివిడితనంతో జీవించు. కలసిమెలసి పనిచెయ్యి. పంచి తిను. నేను సమాజ శరీరంలోని ఒక అవయవాన్ని – అని భావించు. అందరి ఉన్నతిలో నీ ఉన్నతి ఉన్నదని తెలుసుకో, సంకుచిత స్వార్థ పరత్వాన్ని వదులుకో, ఆలోచనలలో, వ్యవహారణలో కుటుంబ భావనలు ప్రతిబింబించు.

సామూహికంలో శక్తి, ప్రగతి ఉన్నాయి. సహకార భావనను అంతటా అమలు జరుపు. పరస్పర సహకారాన్నీ, ఇచ్చి పుచ్చుకోవడాన్నీ ఆచరణలో పెట్టు. అయితే ఇది సదాశయాలకే వినియోగించాలి.

**మీకు ఉన్న పరిస్థితులు మీ చేతల వలన ఏర్పడ్డాయి తప్ప ఇతరుల వలన కాదు**

ఆత్మీయత పరిధిని విస్తరించు. దేశం, ధర్మం, సమాజం, సంస్కృతి – అన్నింటినీ ప్రేమించు. అందరూ నా వాళ్ళు నేను అందరివాడిని – అని భావించు. ఈ ఆత్మ విస్తరణ ఆచరణలో సేవా సాధన అవుతుంది. ఉదారంగా వ్యవహరించు. అందుకు ప్రతిఫలంగా – ఆత్మ – సంతృప్తినీ, సమాజ గౌరవాన్నీ, దైవ అనుగ్రహాన్నీ సంపాదించు.

### 7. దూరదృష్టి, వివేకం

దూరదృష్టితో కూడిన వివేకం ఆధారంగా సముచితమని భావించిన కట్టుబాట్లనూ, ఆచారాలనూ మాత్రమే పాటించు. ప్రజా శ్రేయస్సును వాంఛించు. అయితే ప్రజాభిప్రాయాన్ని పట్టించుకోవద్దు. జనం ప్రస్తుతం అవాంఛనీయత వైపే పయనిస్తున్నారు. ఆ ప్రవాహంలో కొట్టుకుపోవద్దు. ప్రతి సందర్భంలో న్యాయ దృష్టిని అమలుపరచాలి. ఎవరు ఏమన్నా పట్టించుకోకుండా ధైర్యంగా ముందంజ వేయాలి. ఒక కంటిలో ప్రేమ ఉండాలి; మరో కంటిలో సంస్కరణ ఉండాలి. ఔచిత్యాన్ని సమర్థించు. అనౌచిత్యంతో విభేదించు. దానితో సహకరించకు. సాధ్యమైతే దాన్ని వ్యతిరేకించు, దానితో పోరాడు. ఈ విధానాన్ని నీపట్ల వ్యతిరేకించు, దానితో పోరాడు. ఈ విధానాన్ని నీపట్ల అనుసరించు, ఇతరుల పట్ల కూడ అనుసరింపచేయి. బంధు మిత్రుల అవాంఛనీయతలను సమర్థించవద్దు.

నేడు సామాజిక ఆచారాలలో అనైతికత, మూఢ నమ్మకం, అవాంఛనీయత నిండి ఉన్నాయి. తలక్రిందులు అయినదానిని తిరిగి తలక్రిందులు చేసి సరిచేసే విధానాన్ని అనుసరించాలి. ఇందుకోసం నైతికమూ, బౌద్ధికమూ, సామాజికమూ అయిన విప్లవం అవసరమని గుర్తించాలి. అందుకు ఉద్యమించాలి. ఆత్మ సంస్కరణలో తపస్విగా ఉండాలి. కుటుంబ నిర్మాణంలో మనస్విగా ఉండాలి. సామాజిక పరివర్తనలో తేజస్విగా ఉండాలి. అవినీతితో నిండిన వాతావరణంలో మౌన ప్రేక్షకుడుగా మిగిలిపోకూడదు. శౌర్యాన్నీ, సాహసాన్నీ చూపాలి. అవినీతి నిర్మూలనలో, ఉత్కృష్టతను పెంచడంలో అవక్ర పరాక్రమాన్ని ప్రదర్శించాలి.

### జన సంపర్కంలో తీసుకోవలసిన జాగ్రత్తలు

ప్రజాసేవ రంగంలో ప్రవేశించే ప్రజ్ఞాపరిజనులు కొన్ని విధి నిషేధాలను పాటించవలసి ఉంటుంది. సేవాకార్యం మహత్తరమైనది. ప్రజాసేవకుని వ్యక్తిత్వం ఉత్తమంగా ఉండడం ముఖ్యం. ఇతరులను ప్రభావితం చేయడానికీ, మార్చడానికీ, సంస్కరించడానికీ, ఉద్ధరించడానికీ జరిగే కృషి మిషన్‌కు ప్రజాదరణను సంపాదించడంలో తగు పాత్ర వహిస్తుంది. చింతనపై, శీలంపై, స్వభావంపై ఆధారపడిన ప్రజాసేవకుని వ్యక్తిత్వానికి మరింత ప్రముఖపాత్ర ఉంటుంది. ప్రజ్ఞా పరిజనులూ, యుగశిల్పులూ ఈ ప్రాథమిక అవసరాన్ని పూర్తిచేయవలసి ఉంటుంది. ఈ సందర్భంలో స్థూలమైన విధి నిషేధాలు కొన్ని –

1. ఎవరి ఇంటికయినా వెళ్ళినప్పుడు తన జిహ్వా చాపల్యాన్ని ప్రదర్శించకూడదు. 2. మహిళలతో ఏకాంతంగా మాట్లాడ కూడదు. వారికి ఏదైనా చెప్పవలసివస్తే – దృష్టిని క్రిందకు దించి మాట్లాడాలి. 3. జమా ఖర్చులు అద్దంలా స్వచ్ఛంగా ఉండాలి. ముట్టిన పైకానికి రసీదు ఇవ్వాలి. ఖర్చును ప్రమాణాలతో సహా నమోదు చేయాలి. 4. సంభాషణలో, వ్యవహరణలో నమ్రత, ఇతరులపట్ల గౌరవం ప్రతిబింబించాలి. 5. వేష భాషలలో నిరాడంబరత్వం ఉండాలి.

### స్త్రీ పురుషుల సమానత్వం

*కవి ఆరిస్టోఫెన్స్ మానవ ఉత్పత్తిని గురించి ప్రఖ్యాతి చెందిన కావ్యకల్పన చేశాడు. దానిలో ఆయన "మొదట మానవుడు ఒక గోళాకారంలో ఉండేవాడనీ, విధాత ఈ సృజనాత్మక రూపంలోని వైవిధ్యాన్ని చూచి దానిని మధ్యకు రెండుగా చీల్చివేశాడనీ, ఆ రెండు భాగాలలో ఒకదానికి స్త్రీ అనీ, ఒక దానికి పురుషుడనీ పేరు పెట్టాడనీ, కానీ ఆ రెండు భాగాలు మొదటలో వలెనే సదా కలసిపోవాలని పరితపిస్తూ ఉంటాయనీ ఆయన వ్రాశాడు. అంతేకాక ఆ రెండు భాగాలకు పరస్పర ఆకర్షణ ఎక్కువ కావటం వల్ల దూరాన్ని భరించలేక కలయిక కోసం నిరీక్షిస్తూ, దుఃఖిస్తూ ఉంటాయనీ ఆయన పేర్కొన్నారు. ఈ కావ్యాన్ని కవి ప్రతి చోట వినిపిస్తూ అప్పటి సమాజంలో పేరుకొన్న స్త్రీల అణచివేతను, స్త్రీల పట్ల తిరస్కార భావాన్ని దూరం చేసి స్త్రీ పురుషులు సమానమని నిరూపించేవారు.*

– ప్రజ్ఞాపురాణం నుండి

అనువాదం: *శ్రీమతి గౌరీ సావిత్రి*

**కర్మకు మొదటి రూపం ఆలోచనే**

# ప్రజ్ఞా పరిజనులకు ఏడు నియమాలు

జూన్ 1971లో పూజ్యగురుదేవులు తాము హిమాలయ యాత్రకు వెళ్తూ, అదే సమయంలో వందనీయ మాతాజీ కూడా మథుర వదలిపెట్టి శాంతికుంజ్ హరిద్వార్‌లో నివసించుటకు నిర్ణయించి ఉండగా – తమ అనుచరులకు ఏడు అనివార్య నియమాలు ప్రకటించారు.

### 1. సంస్థ నిర్మాణం

యుగ నిర్మాణ ఉద్యమంలోని ప్రతి సభ్యుడు, ప్రతి శాఖ నేరుగా శాంతికుంజ్‌తో సంబంధం కలిగి ఉండాలి. క్షేత్రీయ, ప్రాంతీయ సంస్థలను విడిగా ఏర్పాటు చేయకూడదు. పరస్పర సహకారం పరవాలేదు. కానీ మధ్యంతర శాఖలను సహజంగా వ్యక్తిగత ఆకాంక్షల పూర్తికి, కేంద్రంతో పోటీకి ఏర్పాటు చేస్తూ ఉంటారు. ఈ ప్రయత్నాలను పూర్తిగా నిరుత్సాహపరచాలి. కేంద్రమును సమర్థవంతం చేయబోతున్నాము. భవిష్యత్తులో చేస్తూ ఉంటాము. అది భారతదేశములోనే కాక సమస్త విశ్వానికి ఒక చోటు నుండి సముచిత సూత్ర సంచాలనం చేయగలుగుతుంది. అప్పటికీ ఇప్పటికీ మన మిషన్‌ను అనుసరించే వారి సంఖ్య చాలా పెరిగింది. సంస్థ యొక్క ప్రాంతీయ విభాగాలు, శాఖలు, మండలాలు, పీఠములు స్థాపితమైనాయి. అయినప్పటికీ ఈ తథ్యం నేడు కూడా తన స్థానంలోనే ఉన్నది. ఎవరికెవరూ అధీనంలో లేరు. అందరికీ నేరుగా కేంద్రంతో సంబంధం పెట్టుకునే అధికారం ఉన్నది. క్షేత్రీయ పరిస్థితులు ఆవశ్యకతలననుసరించి పరస్పర సహకారంతో సంఘటితమై కార్యాలు చేసే విభాగాలు శ్రేయస్సుకు పాత్రములని చెప్పవచ్చు. అన్ని చోట్ల సమర్థ సహకార తంత్రం ఏర్పాటుకు ప్రయత్నించడం కోరదగినది.

### 2. గురుదీక్ష

సమర్థ గురుదీక్ష ఇవ్వగలిగిన యోగ్యులెవరనీ మా అనుచరులుగా వదలివెళ్ళడం లేదు. అసమర్థమైన వ్యక్తి ఈ మహోన్నత బాధ్యత తన భుజములకెత్తుకుంటే నడుము విరుగుతుంది. ఆశ్రయించినవారు మునిగిపోతారు. భవిష్యత్తులో గాయత్రీ మంత్రం గురుదీక్ష తీసుకోవలసిన అవసరం ఏర్పడితే ఎఱ్ఱ కాగడా ప్రతీకను గురువుగా భావించాలి. ఈ సంస్కార సంకల్పాన్ని ఏ వ్యక్తి అయినా చేయించవచ్చు. కానీ, అతడు స్వయంగా గురువు కాలేడు.

ఏ విధంగా సిక్కులలో గురుగ్రంథ సాహెబ్‌ను రాష్ట్రీయ స్వయం సేవక సంఘ్‌లో ధ్వజాన్ని గురురూపంగా స్వీకరిస్తారో – అదే విధంగా గాయత్రీ పరివార్ యుగనిర్మాణ ఉద్యమంలో 'ఎఱ్ఱకాగడా' గుర్తును గురు రూపంలో గుర్తించాలి. యుగశక్తి రూపంలో అవతరించిన ఆదిశక్తి గాయత్రీ యొక్క దీక్ష గురుతత్త్వం యొక్క ఈ ప్రతీక ద్వారా ఇవ్వబడుతుంది. ఈ సందర్భంగా గుర్తుంచుకోవలసిన విషయాలు –

1. ఇది గాయత్రీ మహావిద్య యొక్క దీక్ష అని చెప్పబడుతుంది.
2. వేదమాత, దేవమాత గాయత్రిని విశ్వమాత రూపంలో అందరికీ అందుబాటులోకి తెచ్చిన ఈ యుగ విశ్వామిత్రులు వేదమూర్తి తపోనిష్ఠ యుగ ఋషి పండిత శ్రీరామశర్మ ఆచార్య ఈ విద్య యొక్క ఆచార్యులు. శ్రద్ధాళువులకు వారి సూక్ష్మకారణ శక్తుల సంరక్షణ ప్రాప్తిస్తుంది. వారి ప్రాణ, తప, పుణ్యముల ఒక అంశ లభిస్తుంది. దివ్యచేతనతో మిళితమైన పరిణామాలు ఉత్పన్నమవుతాయి.
3. స్థూల రూపంలో కర్మకాండ నిర్వహించేవారు, మంత్రము వల్లించే పారిషదులు ఈ విద్యలో సహకరించే గౌరవనీయ సహకారులని చెప్పుకోవచ్చు.

### 3. సమ్మేళనం - యజ్ఞం

యుగ నిర్మాణ సమ్మేళనాలు ఎంత పెద్దవైనప్పటికీ వాటిలో చేసే గాయత్రీ యజ్ఞాలు సాధారణంగా తొమ్మిది కుండములకు మించనక్కరలేదు. ఎక్కడైనా ప్రత్యేక కారణం వల్ల అలా పెద్ద యజ్ఞం చేయడం అనివార్యమైతే మాతా భగవతీదేవి ప్రత్యేక అనుమతి తీసుకోవాలి. పెద్ద పెద్ద యజ్ఞాల వలన ఎంత లాభమున్నదో అంత గందరగోళానికి అవకాశమున్నది. కనుక కొద్ది కుండములతో చేసే మధ్యేమార్గాన్ని అనుసరించడంలో దూర దృష్టి ఉంది.

యజ్ఞ ప్రణాళిక వెనుక గురుదేవుల యొక్క కొన్ని సునిశ్చిత ఉద్దేశ్యములున్నాయి. 1. యజ్ఞీయ జ్ఞాన విజ్ఞానాలను లుప్తం

**ఎటువంటి ఆహారం తీసుకుంటామో అటువంటి మనస్సు ఏర్పడుతుంది**

కాకుండా కాపాడి లోకోపకారకములుగా చేయడం. 2. యజ్ఞ ప్రణాళికల ద్వారా జీవితంలోని యజ్ఞీయ అనుశాసనాలను జనసామాన్యానికి పరిచయం చేయడం, ప్రశిక్షణ చేయడం. 3. యజ్ఞంతోపాటు సమ్మేళనం జరిపి, జ్ఞానయజ్ఞం ద్వారా జరిపి భావ విప్లవాన్ని విస్తరింపచేయడం.

సామూహిక యజ్ఞ ప్రణాళికలతో పైన చెప్పిన ఉద్దేశ్యములు పూర్తి అవుతూ ఉంటాయి. అందుకే పూజ్య గురుదేవులు చివరగా సమాజంలో యజ్ఞీయ ప్రేరణనివ్వడానికి దీప యజ్ఞాలతో కూడిన సమ్మేళనాల క్రమము నడుపుటకు ఆదేశించారు. దీపయజ్ఞాల ద్వారా ఈ ఉద్దేశ్యం కుండీ యజ్ఞముల కంటే ఎక్కువ ప్రభావవంతంగా నెరవేరుతుంది. కుండీయ యజ్ఞాలను కేవలం సామూహిక సాధనల పూర్ణాహుతిగా సాధకులు తమ సాధనాల తోనే నిర్వహించాలి.

### 4. యజ్ఞాచార్యులు

యజ్ఞాచార్యులనే ప్రత్యేక పదవి ఉండనక్కరలేదు. యుగ నిర్మాణ సమ్మేళనంతో ఏ యజ్ఞం జరుగుతుందో దానిని మేము సూక్ష్మ రూపంలో సంరక్షిస్తాము. దాని కొరకు ప్రత్యేకంగా ఏ యజ్ఞాచార్యుడు–బ్రహ్మ యొక్క అవసరం లేదు. ఎవరికి విధి విధానం చక్కగా వస్తుందో వారు ఈ పనిని నిర్వర్తించగలరు.

### 5. కలశయాత్ర

కలశయాత్ర విసర్జన వంటి ఊరేగింపులను గాయత్రీమాత, ఎర్రకాగడా ప్రతీకలను చక్కగా అలంకరించి ప్రారంభించాలి. అది వ్యక్తి ప్రాధాన్యతా ఊరేగింపు కారాదు. ఈ నియమం వలన అనావశ్యక అహంకార, ఈర్ష్య, ద్వేషాలకు అవకాశం ఉండదు.

### 6. ఆశీర్వాదం

వరదానం ఇచ్చే, కోరే ప్రక్రియ వ్యక్తిగతరూపంలో ఉండ కూడదు. ఈశ్వరునికి వ్యక్తికి మధ్య దళారి అక్కరలేదు. ఎవరిలో సామర్థ్యం లేదో వారు ఈ ప్రక్రియను నిర్వర్తిస్తే అది ఒక మోసమే కాగలదు. మా అనుయాయులలో ఎవరూ ఇటువంటి మిథ్యాప్రలోభాలతో ఎవరినీ భ్రమింపచేసే ప్రయత్నం చేయకూడదు.

### 7. దానము-దక్షిణ

వ్యక్తిగతంగా ఎవరూ దానము–దక్షిణ తీసుకొనకూడదు. అవసరమైతే వారు సంస్థ నుండి తీసుకోవచ్చు. ఇచ్చేవారు కూడా వ్యక్తికి కాకుండా సంస్థకు ఇవ్వాలి. దీనితో భిక్షాటన, పరిగ్రహం, దీనత్వం వంటి అనేక దుష్ప్రవృత్తుల వ్యాప్తి ఆగిపోతుంది.

జనులు శ్రద్ధాపూర్వకంగా దానమిచ్చినదానిని లోకకళ్యాణ కారక ఉద్దేశ్యాలకే వినియోగించాలి. వ్యక్తిగత అవసరాలకు దానం తీసుకొనే పరంపర ప్రజా సేవకులను శ్రద్ధాపాత్రుల స్థానం నుండి దయాపాత్రుల స్థానానికి చేర్చుతుంది. వాని సాధన, సదాశయాల గురించి ప్రశ్నార్థకం ఏర్పడుతుంది. పై అనుశాసనాన్ని అంగీకరించి నడిస్తే ప్రజా సేవకులకు ప్రామాణికత ఉండి వారి నిర్వహణా వ్యవస్థ సహజంగా జరిగి పోతుంది. ఈ ధన ప్రధాన యుగంలో అర్థానుశాసనం యొక్క ఈ సూత్రాన్ని విశేష జాగరూకతతో అనుసరించవలసి ఉంది.

---

## మసాయి జాతివారి వివాహ సంప్రదాయం

*ఆఫ్రికాకు చెందిన మసాయిజాతివారు డాలుకత్తి చేతబట్టి సింహాన్ని వేటాడగల యువకుడు మాత్రమే వివాహానికి అర్హుడుగా నిర్ధారణ గావిస్తారు. వంశపారంపర్య పరాక్రమవంతులకు మాత్రమే జన్మనివ్వాలనేది ఈ సంప్రదాయం యొక్క అంతర్యం, అసమర్థులకు, దుర్బలులకు జన్మనీయటం వారు దౌర్భాగ్యంగా, అరిష్టంగా భావిస్తారు.*

*– ప్రజ్ఞాపురాణం నుండి*
*అనువాదం: శ్రీమతి గౌరీ సావిత్రి*

## చెవుల గొప్పదనం

*ఒక జిజ్ఞాసువు ఒక మహాత్ముని వద్దకు వెళ్ళి కన్నులు, చెవులు యొక్క విశిష్టతను తెలియజేయుమన్నాడు. దానికి ఆయన కన్నులు కేవలం ఎదుట ఉన్నవి మాత్రమే చూడ గలవనీ, చెవులు భూత భవిష్యత్ వర్తమానాలు మూడింటిని వినగలవనీ తెలియజేస్తూ, అందమైన కన్నుల కంటే కూడా దొప్పల వలే వ్రేలాడే చర్మపు ముక్కల వంటి చెవులే విశిష్టమైనవని నిర్ధారణ చేశారు.*

*– ప్రజ్ఞాపురాణం నుండి*
*అనువాదం: శ్రీమతి గౌరీ సావిత్రి*

**మద్యమాంసాలను సేవించేవారు కఠినమైన ఆలోచనలకు బానిస అవుతారు**

గురుదేవుల అమృతవాణి

# కార్యకర్తలే నా అవయవాలు

## సూక్ష్మీకరణ సాధనలో నైష్ఠిక కార్యకర్తలకు పరమపూజ్య గురుదేవులు వ్రాసిన విశిష్ట లేఖ

ఈ మనోభావాలను మా వ్రేళ్ళు మూడూ కలిసి వ్రాస్తున్నాయి. అయితే – తయారవుతూన్న, అమలు జరుగుతూన్న యోజనను ఈ కలము, కాగితమూ, వ్రేళ్ళూ పూర్తిచేస్తాయని ఎవ్వరూ భావించకూడదు. ఆ పని చేసే బాధ్యత మీద అందరిదీ, మా నైష్ఠిక కార్యకర్తలది.

విస్తృతమైన ఈ యోజనకు ప్రేరణ పరమేశ్వరుని నుండి వచ్చింది. ఒక దివ్య శక్తి దీన్ని చెప్తుంది, వ్రాయిస్తోంది. మెదడులోని, హృదయంలోని కణ కణమూ నెమ్మది నెమ్మదిగా దీన్ని వ్రాయిస్తోంది. వ్రాయించడమే కాదు. దీన్ని పూర్తి చేయ డానికి అవసరమయ్యే సాధన సంపత్తిని సమీకరిస్తోంది కూడా. యోజనను పూర్తిచేయడంలో ఎందరెందరినో మనోబలం, శ్రమ, సమయం, సాధనాలు పాలుపంచుకుంటాయి. వ్రాస్తూన్న వ్రేళ్ళు లేనంత మాత్రాన, కాగితమూ కలమూ లేనంత మాత్రాన పని ఆగదు. ఎందుకంటే – రక్తంలోని ప్రతి కణమూ, మెదడు లోని ప్రతి అణువూ దాని వెనుక పని చేస్తున్నాయి. అంతే కాదు. కళ్ళకు కనిపించని, కనిపింపజేయలేని దైవీ శక్తి కూడా నిరంతరం క్రియాశీలంగా ఉంది.

యుగ పరివర్తన యోజన చాలా పెద్దది. ఆ పేరు ఎంత పెద్దదో అంత పెద్దది. ఇందుకోసం పలువురు వరిష్ఠుల మహత్తర భాగస్వామ్యం అవసరం అవుతుంది – కాకతాళీయంగా అందుకు కీర్తి ఎవరికి వచ్చినా.

ఈ యోజనను పలుమారులు చదవండి. మా శరీరానికి అవయవాలుగా ఉంటూన్న వ్యక్తుల భాగస్వామ్యం దీనిలో హెచ్చుగా ఉంటుంది. ఆ దృష్టితో చదవండి. మీ అందరి సమన్విత శక్తి యొక్క పేరే ఈ వాక్యాలను వ్రాస్తూన్న వ్యక్తి.

పని ఎలా పూర్తవుతుంది? ఇన్ని సాధనాలు ఎక్కడ నుంచి వస్తాయి? దీన్ని గురించి మీరు మథనపడకండి. పని చేయవలసిందని చెప్పినవారే సాధనాలనూ సమీకరిస్తారు. మరింతగా శ్రమించడంలో, సమర్పణ చేయడంలో మనలో ఎవరు ముందుంటారని మాత్రమే మీరు ఆలోచించండి.

సాధన, యోగ్యత, విద్య మున్నగు విషయాలలో హనుమంతుడు చిన్నవాడే. పారిపోయిన సుగ్రీవుని కొలువులో ఆయన గతం గడచిపోయింది. అయినా, నిండు మనస్సుతో, పూర్తి సమర్పణ భావంతో మహాశక్తితో ముడిపడిన తర్వాత – ఆయన లంకా దహనం జరిపాడు. సముద్రాన్ని లంఘించాడు. పర్వతాన్ని పెకలించాడు. రామలక్ష్మణులను తన భుజాలపై మోశాడు. మీలో ప్రతి ఒక్కరి నుండి ఆశిస్తూన్నది ఇదే – ఏ పరిజనుడూ హనుమంతుని కన్న తక్కువ స్థాయిలో ఉండ కూడదు, తన కార్యశూరతలో వెనుకపడకూడదు.

ఏ పని చేయవలసి ఉంటుంది? అందుకు తగు నిర్దేశం మీకు అందుతూ ఉంటుంది. అది ఆయా సమయాలను బట్టి ఉంటుంది. పని మారుతూ ఉంటుంది. అందులో సాఫల్యాలూ, వైఫల్యాలు ఎదురవుతాయి. మీరు ఒకే విషయాన్ని గుర్తుంచు కోండి. ఏ సమర్పణ భావంతో మీరు ఇంటినుండి వచ్చారో, ఆ సమర్పణ భావం రోజురోజుకూ పెరుగుతూ ఉండాలి. ఆవంతయినా తరగకూడదు.

పని ఎంత విస్తృతం అయినదో గుర్తించండి. గురి లక్ష్యాన్ని చేరకపోయినా – అద్భుతమూ, సాటిలేనిదీ, అసాధారణమూ, చరిత్రాత్మకమూ అయినదిగా వర్ణించబడే స్థలానికి అది తప్పక చేరుతుంది. ఇందుకోసం పెద్ద పెద్ద సాధనాలు అవసరం అవుతాయి. నిజమే. ఆ బరువును దివ్యశక్తిమీద వేయండి. మీ శ్రమలో, సమయంలో, గుణకర్మ స్వభావాలలో ఎక్కడా ఎలాంటి లోపమూ రాకుండా చూడడం మాత్రం మీ వంతు. విశ్రాంతి గురించి ఆలోచించకండి. ఈ యోజన అమలులో పూర్తిగా ఆహుతి అయి ఎంత హెచ్చుగా పాల్గొనగలమా, ఎంత బరువు మోయగలమా అని రాత్రింబవళ్ళు ఆలోచించండి. మనల్ని మనం మరింత వినమ్రులుగా చేసుకోవాలి. ఇతరులకు

ఏ విత్తనం నాటితో ఆ మొక్కే నీకు లభిస్తుంది

పెద్దరికం ఇవ్వాలి. స్వచ్ఛంద సేవకుడు అయినందుకు గర్వించాలి. ఇందులోనే ఉంది మీ గొప్పతనం.

మీ అలసట గురించీ, సౌకర్యం గురించీ ఆలోచించకండి. చేసిన పనికి అహంకరించకండి. మా ఆలోచన, ఏకాగ్రత, శ్రమ ఎంత ఉన్నత పాత్రను నిర్వహించగలిగాయని మాత్రమే, ఎంతటి ముందంజ వేయగలిగాయని మాత్రమే ఆలోచించండి. అదే మీకు అగ్ని పరీక్ష. అందులోనే మీ గౌరవం ఉంది. అందులోనే మీ సమర్పణలకు సార్థకత ఉంది. మీ సహచరులలోని శ్రద్ధనూ, సామర్థ్యాన్నీ తగ్గనివ్వకండి. దాన్ని పెంచండి. ఇబ్బడి ముబ్బడిగా పెంచండి.

మిషన్ పని ముందుముందు బాగా పెరుగుతుందనీ, ఎన్నో రెట్లు పెరుగుతుందనీ గుర్తించండి. ఇందుకోసమై మీ కార్యదీక్ష శిఖరాగ్రాన్ని అందుకోవాలి. మీ అంతరంగం సాఫల్యాన్నీ, సార్థక్యాన్నీ అనుభూతి పొందాలి. ప్రేరక సత్తా మిమ్మల్ని అతి సన్నిహితం చేసుకోవాలి. రామ పంచాయతనంలో ఆరవ హనుమంతుడు చొరబడినంతగా.

మీ మీ అంతరాత్మను ఇలా ప్రశ్నించుకోవాలి – మనం చేయగలిగిన దానిలో అణుమాత్రమయినా లోపం జరగలేదు కదా? సోమరితనం, నిర్లక్ష్యం కార్యకలాపాలలో రహస్యంగా చొరబడే అవకాశం రాలేదు కదా? అనుశాసనానికి భంగం కలగలేదు కదా? నా పనులలో ఇతరుల కన్నా అధికుడనని భావించే అహంకారం మారువేషంలో నాపై పెత్తనం చెలాయించలేదు కదా?

ఈ విరాట్ యోజన పూర్తయి తీరుతుంది. ఈ అగ్ని పరీక్ష' సమయంలో మీ శరీరం, మనస్సు, వ్యవహరణ బెసకలేదు కదా అని మాత్రమే మీరు పరీక్షించుకోవాలి. ఉన్నతమైన కార్యాలను ఎప్పుడూ ఉన్నత వ్యక్తిత్వం కలిగిన వారే చేస్తారు. పొడుగు కావడం వల్ల ఎవరూ ఉన్నతులు కారు. శ్రమ, ఏకాగ్రత, త్యాగం, అహంకార రాహిత్యం – ఇవే మనిషిని ఉన్నతుడిగా చేస్తాయి. తర్వాతి కార్యక్రమం ఉన్నతమైనది. మీ ఉన్నతి అందుకు తగ్గదనే ఆశతో, విశ్వాసంతో ముందడుగు వేస్తున్నాను. ఈ విషమ సమయంలో మీలో ఎవ్వరూ వెనుకబడ కూడదు, ఆ తర్వాత అందుకు పశ్చాత్తాపపడవలసి రాకూడదు.

## దీనబంధు యొక్క విరాట్ సాధన

*గురువైన రవీంద్రనాథ్ ఠాగూర్ సి.యఫ్.ఎండ్రుజ్‌తో "వివాహం జీవితానికి పూర్ణత్వాని లభింపజేస్తుంది. ప్రగతి పథంలో పయనానికి భార్యను మించిన ప్రేరణ ఈ విశ్వంలో మరేదీ లేదు. పతిపత్నుల ఏకత్వం జీవితంలోని సమస్త విపత్తులను దూరం చేసి సర్వ శుభాలను కలిగిస్తుంది. అసలైన జీవితాన్ని గడపాలంటే ప్రతీ వ్యక్తి విధి వివాహం చేసుకొని తీరాలి. కానీ నేను ఈ విషయంలో పెద్ద పొరపాటు చేశాను" అన్నారు.*

*ఆ మాటలు విన్న ఎండ్రూజ్ సహజ భావంతో "గురుదేవా! మీరు చెప్పినది నూటికి నూరుపాళ్ళు నిజం. వివాహం చేసుకోకపోవటం వల్ల పవిత్రప్రేమ నుండి, భర్త, తండ్రి వంటి పవిత్ర బాధ్యతాయుత జీవితం నుండి వంచించబడుతున్నాననే ఆవేదన నాకు కూడా తరచుగా కలుగుతోంది. అంతేకాక వివాహం చేసుకోకపోవటం వల్ల జీవిత వికాసానికి కూడా చాలా అవరోధాలు ఏర్పడుతున్నాయి. కానీ మనస్సు మాత్రం నన్ను మరో దిశగా లాక్కొనిపోతూ "నీవు నీ సేవలను రాష్ట్రీయ ఆందోళనకు సమర్పించివేశావు" దేశానికి స్వాతంత్ర్యం లభించేవరకు నీకు నీదంటూ ఏదీలేదని శాసిస్తోంది. అంతేకాక ఈ పరిస్థితులలో ఒకవేళ ఉద్యోగాన్ని కూడా కోల్పోవలసి వస్తే గృహస్థజీవిత భారాన్ని, బాధ్యతను ఎలా మోయగలవ్? అని నిలదీసి ప్రశ్నిస్తోంది. ఈ ఆలోచనలు నన్ను గృహస్థ జీవిత పట్టుసూత్రాలలో బంధించబడనీయక అడ్డు తగులుతున్నాయి అన్నారు బాధగా. తరువాత ఈయన జీవితాంతం బ్రహ్మచారిగానే జీవించినప్పటికీ భారత దేశవాసుల అంతరంగాలలో దేశభక్తి పూరితమైన సందేశాలను శాశ్వతంగా నాటి, జీవితాన్ని సార్థకం చేసుకొన్నారు.*

– ప్రజ్ఞాపురాణం నుండి

అనువాదం: *శ్రీమతి గౌరీ సావిత్రి*

## ఇవ్వడం నేర్చుకోవాలి, తీసుకోవడం నేర్చుకోవాలి

# ప్రజా సేవకులకు విషతుల్యం - అహంకారం

సముద్ర మథనం వల్ల 14 రత్నాలు వెలికివచ్చాయి. అయితే, ముందు రెండు వెలికివచ్చాయి – హాలాహలం, ఆ తర్వాత మద్యం. హాలాహలం చూడడానికి ఎంతో ఆకర్షణీయంగా ఉంది. మద్యం పెదవులకు తగలగానే నిషా కలిగించేది. దాన్ని రుచి చూస్తే ఇక వదలబుద్ధి కాదు. దాన్ని పొందడానికి దేవతలూ, దానవులూ ఉబలాటపడ్డారు. అది చూడడానికీ రుచికీ ఆకర్షణీయంగా ఉన్నా, చివరికి వినాశనాన్ని తెచ్చి పెడుతుందని వారికి నచ్చజెప్పడానికి ప్రజాపతి ప్రయత్నించాడు. పరమశివుడు హాలాహలాన్ని తన కంఠంలో ధారణ చేశాడు. దానవులు పట్టుపట్టి మద్యాన్ని త్రాగారు. ఫలితంగా – వారి బలం దుర్వినియోగం అయింది; పతన పరాభవాలకు కారణం అయింది.

ప్రజాసేవా రంగంలో ప్రవేశించేవారిపట్ల ప్రజలలో శ్రద్ధా గౌరవాలు ఉప్పొంగుతాయి. పరమార్థాన్ని సాధించాలనే సాహసం సన్మానాన్ని చూరగొంటుంది. ప్రజా సేవకులపై ప్రశంసల వర్షం కురుస్తుంది. జీర్ణించుకోలేకపోతే – అమృతం సైతం విషంగా పరిణమిస్తుంది. కీర్తిని జీర్ణించుకోలేకపోతే అహంకారం ఉదయిస్తుంది. ఆ అహంకారాన్ని తృప్తిపరచడానికై ప్రజాసేవకుడు తన ఆలోచననూ, శీలాన్ని, వ్యక్తిత్వాన్ని, భవిష్యత్తునూ దిగజార్చుకుంటాడు. పతనం అవుతాడు. కనుక – కీర్తిని జీర్ణించుకోలేనివారు ప్రజాసేవా రంగంలో ప్రవేశించక పోవడం మంచిది. అందువల్ల వారు తమకూ, సమాజానికి మరింతగా సేవ చేసినవారు అవుతారు.

మనిషిని పతన, పరాభవాల ఊబిలోకి దింపే దుష్ట ప్రవృత్తులు మూడు – వాసన, తృష్ణ, అహం. నర పశువులు వాసన, తృష్ణలలో మునిగి గానుగెద్దు జీవితాలను గడుపుతారు. మరి – అహంకారానికి విశ్రాంతి ఎక్కడ? మొత్తం ప్రశంసనూ, మొత్తం సన్మానాన్నీ, మొత్తం అధికారాన్నీ తన చేతుల్లో ఉంచుకోవాలని కోరుకుంటుంది అహంకారం. ఇతరులతో భాగస్వామ్యాన్ని అది సహించదు. ఇది కలహాలకు కారణం అవుతుంది. అహంకారాలు పరస్పరం తలపడతాయి? ప్రతీకారంగా, దురాక్రమణగా, అపహరణగా, పీడనగా పరిణమిస్తాయి. ఫ్యూడల్ వ్యవస్థలోని దురాచారాలకు మూలం అహంకారపు విజృంభణయే. ప్రపంచంలో జరిగిన యుద్ధాలలో చాలా భాగం అహంకారాన్ని తృప్తిపరచేందుకు జరిగినవే. కంసుడు, రావణుడు, హిరణ్యకశిపుడు, వృత్రాసురుడు, సహస్ర బాహువు, జరాసంధుడు, అలెగ్జాండరు, నెపోలియన్, చెంగిజ్ ఖాన్ వంటివారు జరిపిన రక్తపాతం వెనుక వారి అహంకార తృప్తి తప్ప మరొకటి లేదు.

కాగా – జీర్ణం కాని కీర్తి పిచ్చిపట్టిన ఏనుగులా సమాజ సేవకుడిని, అతడి సహచరులనూ, అతడి సంస్థనూ సర్వనాశనం చేస్తుంది. ఏనుగుకు పిచ్చెక్కితే – అది మొట్టమొదట తనవాళ్ళపైననే విరుచుకుపడుతుంది. అలాగే – లోకేషణ అనగా కీర్తి పిచ్చిది అయితే, అది మొట్టమొదట తన సహచరులను మూర్ఖులుగా, చిన్నవారుగా, పనికిరానివారుగా, దుష్టులుగా నిరూపించడానికి ప్రయత్నిస్తుంది. తద్వారా ఆధిక్యాన్నీ, విశిష్టతనూ ఋజువు చేసుకోవడానికి ప్రయత్నిస్తుంది. సహచరులతో కలిసిమెలిసి ఉంటే – అహంకారి గొప్పతనం ఎలా వెలికివస్తుంది? కనుక అతడు తోటి వృక్షాలను నరికివేయ వలసి వస్తుంది. మొత్తం వనంలో తాను ఒక్కడే కల్పవృక్షంగా వెలిగిపోవడానికి.

కనుకనే – యుగశిల్పులకు సప్త మహావ్రతాలు నిర్దేశించ బడ్డాయి. వాటిని పాటిస్తే – వారి వ్యక్తిత్వం వికసిస్తుంది. వారి ఆత్మబలం పెరుగుతుంది. మరింత ఉన్నత స్థాయి సేవా సాధన జరపడానికి వారు సమర్థులు అవుతారు.

ప్రజా సేవకుడిని ప్రజలు గౌరవిస్తారు. వాస్తవానికి అది సేవాధర్మానికి ఇచ్చే గౌరవం. ఆ సేవా సంప్రదాయాన్ని కొనసాగిస్తున్న సంస్థకు ఇచ్చే గౌరవం. సదాశయాల పట్ల, ఆదర్శాల పట్ల ప్రజలలో శ్రద్ధా గౌరవాలు నిలచి ఉండడానికే ప్రజాసేవకుల పట్ల ప్రజలు గౌరవాన్ని ప్రకటిస్తారు. వారిని సన్మానిస్తారు. ప్రజాసేవకుడు దానిని తమ వ్యక్తిగత అర్హతకు ప్రతిఫలంగా పరిగణించడంలోనే జరుగుతుంది పొరపాటు. అతడు అహంకారంలో మునిగిపోతాడు. సన్మానాన్ని పొందడం తన హక్కు అని భావిస్తాడు. అందులో లోటు జరిగితే సహించ

**మత్తుమందు తీసుకునేవారికి వివేకం, దూరదృష్టి నశిస్తుంది**

లేదు. మరింతగా సన్మానం పొందాలని ఉబలాటపడతాడు. సన్మానాన్ని పంచుకుంటారు కనుక – సహచరులను తొలగించ డానికి, దించివేయడానికీ ప్రయత్నిస్తాడు. దీని ఫలితాలు ఎలా ఉన్నా – కీర్తికండూతి, అధికార వ్యామోహం, అహంభావం దాచినా దాగవు. పెల్లుబికి వెలికివస్తాయి. ఫలితంగా ద్వేషం, తిరస్కారం పెంపొందుతాయి. అనౌచిత్యం పట్ల తిరస్కారభావం మొట్టమొదట సహచరులలో జనిస్తుంది. అది విస్తరి స్తుంది. చివరకు అతడు తన సేవా సాధనవల్ల సంపాదించిన ఆదరాభి మానాలను సైతం కోల్పోతాడు.

ఏ రంగంలో అయినా పైకి రావడానికి ఎంతగానో ప్రయత్నించవలసి వస్తుంది. పదిమందిలో కనబడడానికి రకరకాల పద్ధతులను అవలంభించవలసి వస్తుంది. కీర్తి కాంక్ష కలిగిన వ్యక్తి అలాంటి అనుచిత పద్ధతులను అనుసరిస్తాడు. ఏదో ఒక సాకుతో తన ముఖం మాటిమాటికీ ప్రజలకు చూపడానికి అతడు తంటాలు పడతాడు. తన ప్రాముఖ్యాన్ని చాటుకోవడానికై ఆడంబరాలను ప్రదర్శిస్తాడు. ఔచిత్యం లేకున్నా, ఆహ్వానం లేకున్నా – వేదికమీదకు వచ్చి నిలబడతాడు ఏదో పెద్ద బాధ్యతను నిర్వహిస్తున్నట్లు. తన పేరు, ఫోటో పత్రికలలో పడాలని ఉబలాటపడతాడు. తాను చేసిన దానం గురించి తానే నలుగురికీ చెప్పుకుంటాడు. ఇతరుల చెప్పుకోవ డానికి మార్గాలను వెదకుతాడు. తాను ఫలానా మొత్తం దానం ఇచ్చినట్లు ఫలకం మీద వ్రాయిస్తాడు.

అయినా – అతడి బండారం ఇట్టే బయటపడుతుంది. ఫలితంగా అతడు ఏవగింపునకూ, తిరస్కారానికీ గురి అవుతాడు. కీర్తితోపాటు – పరోక్షంగా డబ్బు దోచుకునే అవకాశాలు ఏర్పడతాయి. అయితే – ఇలాంటి వంకరదారులు పట్టేవారు ఆంతరికంగా పతనం అవుతారు. తిరస్కారానికీ, ఉపేక్షకు, బహిష్కరణకు గురి అవుతారు.

ఇదంతా అహంకారాన్ని పెంచుకున్నందువల్ల కలిగిన ప్రతిఫలం. కీర్తికాంక్ష వ్యంగ్యానికీ, ఎగతాళికీ, తిరస్కారానికి దారితీస్తుంది. ప్రజాసేవకుడు విదూషకుని స్థాయికి దిగజారి పోతాడు.

ఈ దురవస్థ దాపురించకుండా ఉండాలంటే – సమాజ సేవకుడు మొదటి నుండి మెలకువ వహించాలి. నమ్రత, స్నేహ సౌజన్యాలు మరింతగా ఆదరాభిమానాలను చూర గొంటాయి. కీర్తికాంక్ష నీడ వంటిది. దానివెనుక పరిగెత్తేవారు విఫలమవుతారు. వారికి మనస్తాపం, పశ్చాత్తాపం తప్ప మరేదీ మిగులదు. ప్రాధాన్యాన్నీ, కీర్తినీ ఇతరులకు పంచి, తాము వెనుక ఉండేవారు ప్రజల శ్రద్ధా గౌరవాలను సంపాదిస్తారు. శ్రమసాధన, పరమార్థ పరాయణత్వం ఆధారంగా లభించే ఆత్మ సంతృప్తియే తమకు చాలని భావించే వివేకవంతులకు కోరకుండానే కీర్తి లభిస్తుంది. వారికి స్నేహ సద్భావాలు పుష్కలంగా అందుతాయి. సహచరుల, పరిచయస్థుల విశ్వాసం, సహకారం దండిగా లభిస్తాయి.

కనుక – ప్రజాసేవకుడు కీర్తికాంక్షనూ, పదవీ వ్యామోహాన్నీ, అహంకారాన్నీ పూర్తిగా వదులుకోవాలి. వినమ్రతను అలవరచు కోవాలి. అలా చేయడంలోనే దూరదృష్టి ఉంది. 'సాదా జీవితం, ఉదాత్త ఆలోచన' – అనే సిద్ధాంతాన్ని అతడు అక్షరాలా అమలు చేయాలి. తన దృక్పథంలో, శీలంలో, వ్యవహరణలో శిష్టాచారాన్ని ప్రతిబింబించాలి. అప్పుడు అతడు తన ప్రత్యేకత వల్ల, తన విశిష్ట వ్యక్తిత్వం వల్ల మహనీయుడు అవుతాడు, ఆదరణీయుడు అవుతాడు.


దైవీశక్తుల తోడ్పాటుకై
కష్ట నష్టముల నివారణకై
చేసిన కృషి సత్ఫలితములనిచ్చుటకై
జ్ఞానము, సంపదల ఆర్జన కొరకై
జీవితంలో స్థిరపడుటకై

యుగశక్తి గాయత్రి

మాసపత్రిక చదవండి!
చదివించండి!!

ప్రతుల కొరకై సంప్రదించండి:
ఫోన్: 040-23700722, 9949111175


**సాత్వికమైన ఆహారం తీసుకునేవారి మనస్సు ఉత్తమ ఆలోచనలతో నిండి ఉంటుంది**

పూజ్య గురుదేవుల అమృతవాణి

# ఆధ్యాత్మికత యొక్క అసలైన సంపదలు-5

*పరమపూజ్య గురుదేవులు తమ యొక్క మహత్త్వపూర్ణమైన ప్రవచనం ద్వారా 'ఆధ్యాత్మికతను మానవీయ ఉపలబ్ధులకు అత్యున్నతమైన అవకాశంగా' అభివర్ణించినట్లు గత సంచికలో తాము చదివియున్నారు. మానవుని వ్యక్తిత్వము సంపూర్ణంగా రూపాంతరణ చెందటమే 'ఆధ్యాత్మికత' అనీ; ఆధ్యాత్మిక మార్గం పైన పయనించే వ్యక్తికి సమస్త సంపదలూ లభించితీరతాయనీ వారు ప్రవచిస్తున్నారు. 'ఆధ్యాత్మికతను జీవితంలో నింపుకున్న వ్యక్తికి శారీరిక సామర్థ్యమూ, తెలివితేటలూ, సాంఘికపరమైన సంపద... మొదలైనవన్నీ ఎప్పుడూ లభిస్తూనే ఉంటాయి' అని కూడా వారు ప్రబోధిస్తున్నారు. యుగఋషిగా విఖ్యాతులైన పూజ్యగురుదేవులు తమను తాము ఉదాహరణగా సూచిస్తూ 'ఆధ్యాత్మికత ద్వారా పొందగలిగే ఈ ఉపలబ్ధులన్నింటినీ ప్రతి వ్యక్తీ తన జీవితంలో పొందగలగటానికిగాను వైజ్ఞానిక ఆధ్యాత్మిక సూత్రములను తాము ప్రతి మనిషికీ అందించామని' తెలియజేస్తున్నారు. రండి! వారి అమృతవాణిని మరింతగా హృదయంగమం చేసుకుందాం!*

### ఆధ్యాత్మికత అంటే గారడీ కాదు



మీరు గారడీనే ఆధ్యాత్మికతగా భావించి భ్రమపడుతున్నారు. 'అందుకని ఈ గారడీ తాలూకూ కిటుకు లేదా విధి విధానాలేమిటి? ఎవరు మాకు వాటిని నేర్పిస్తారు? తెలియజేస్తారు?' అని అన్వేషిస్తూ అక్కడా ఇక్కడా తిరుగుతూంటారు. ఇందులో విధివిధానాలు, కిటుకులు ఏమీ లేవు. వాల్మీకికి ఏమి విధివిధానాలు తెలుసు? రామనామమును తిరగత్రిప్పి జపించినప్పటికీ ఆయన సిద్ధపురుషుడైనాడు.'

### సాధనామార్గమే ఆధ్యాత్మికత

సాధనామార్గంలో ముందుకు సాగటాన్నే ఆధ్యాత్మికత అంటాము. దీని గురించి ఇంకొంచెం వివరంగా చెప్తున్నాము. జాగ్రత్తగా వినండి. 'ఆధ్యాత్మికతను మేము సాధనతో జోడిస్తున్నాము. ఉపాసన దానికి శోభను చేకూరుస్తుంది. ఉపాసన అనేది సాధనకు సంబంధించిన ఒక క్రియ. ఉపాసన ఒక ఫౌంటెన్ పెన్ను లాంటిది. దానితో చెక్కును రాసుకోవచ్చు. మీ దగ్గర కలం లేకపోతే చెక్కు ఎలా వ్రాసుకోగలరు? బ్యాంక్ నుండి డబ్బు ఎలా పొందగలము? ఇది ఒక అంశమైతే మరొక అంశమేమిటంటే-'బేంక్‌లో అసలు మీ పేరున డబ్బు జమై ఉన్నదా? లేదా? అనే విషయము తెలుసుకోవాలంటే మీకు చదువవచ్చుండాలి కదా! అలాగే నేను చిత్రకారుడును కావాలనుకుంటున్నాను. నా దగ్గర రంగులు, కుంచెలు ఉన్నాయంటే సరిపోదు. చిత్రకారుడు కావాలంటే ముందు చిత్రకళను కొంతకాలం పాటు అభ్యసించాలి. ఒక మంచి శిల్పాన్ని చెక్కాలనుకుంటే – ముందుగా రాయిని తీసుకొచ్చి ఉలీ, సుత్తీ పట్టుకుంటే సరిపోదు. వ్రేళ్ళు పచ్చడైపోయే ప్రమాదముంటుంది. శిల్పాన్ని మలచాలంటే శిల్పకళను నేర్చుకోవాలి. కాబట్టి ఆధ్యాత్మికత విషయంలో కూడా పైన చెప్పుకున్న సూత్రమే వర్తిస్తుంది.

### ఆధ్యాత్మికత అంటే టెక్నిక్ కాదు

ఆధ్యాత్మికతకు టెక్నిక్ అవసరమే కానీ అదొక్కటే చాలదు. పూజ, ఆరాధన అవసరమే కానీ కేవలం వాటితోనే ఆధ్యాత్మికత సిద్ధించదు. పూజల వల్లనే అద్భుతాలు చూపించగల్గితే మనిషి ఇక ఏ స్థాయికి చేరుకుంటాడో ఊహించలేము. పూజలు అద్భుతాలను సృజించలేవు. తులసీదాసు, వాల్మీకి మొదలైన వారు రామనామ సంకీర్తనతో పాటు తమ జీవన విధానాలను కూడా మార్చివేసుకున్నారు. ఇక మీ విషయానికొస్తే మీరు రామనామమును జపిస్తున్నారే కానీ చేసేవన్నీ రావణ కార్యాలే! మరి ఆధ్యాత్మికత ఎలా సిద్ధిస్తుంది? దీనికోసమే నేను రోజుకు

**జీవితాన్ని ఒక కళగా ఆరాధించాలి**

6 గంటలు చొప్పున 24 సంవత్సరాల పాటు బార్లీగింజలతో చేసిన రొట్టెను తిని మజ్జిగ త్రాగి జీవనం గడిపాను. కాబట్టి ముఖ్యంగా నేను మీకు చెప్పేదేమిటంటే జీవితంలో సాధనను జోడించండి. లేకపోతే మీకు ఈ టెక్నిక్ వల్ల మీరు ఆశించిన లాభాలు పెద్దగా సాధ్యపడవు.'

## నిన్ను నీవు తపింపజేసుకొనటమే సాధన

వ్యక్తిగత జీవితం పునీతం కావాలి. అందులో పవిత్రత, స్వచ్ఛత, శ్రేష్ఠత, ఔదార్యము ఉండితీరాలి. అదే సాధన! ఇటువంటి సాధన కనుక మీలో ఉన్నట్లైతే మీరు చేసే ఉపాసన అద్భుతాలను చూపించగలదు. సాధన లేకపోతే ఈ ఉపాసన క్షణంలో భస్మీపటలమైపోతుంది. ఇంతకుముందు కూడా అందులో జీవం లేదు. ఇకముందూ ఉండదు. 'నేను చేసిన ఉపాసన వల్ల ఎలాంటి ఫలితమూ లభించలేదు' అని మీరు ఫిర్యాదు చెయ్యవల్సి వస్తుంది. గుర్తుపెట్టుకోండి. ఆ సాధన కచ్చితంగా ఫలించదు.

మీ మీ జీవితాలలో కార్యరూపములో, ఆలోచనల రూపంలో, భావనలరూపంలో పాతుకుపోయున్న మాలిన్య మేదైతే ఉన్నదో దాన్ని గుర్తించి కడిగివేసే పనిని ఈ రోజే ప్రారంభించండి. మిమ్మల్ని మీరు శోధన చేసుకొనటమే సాధన అనబడుతుంది. కోతి తనకు తానుగా సాధన చేస్తుంది. దానిని ఆడించేవాడికి జీవనం గడుస్తుంది. అలాగే సింహం తనను ప్రదర్శించే సర్కస్ కంపెనీవాడికి ధనాన్ని ఆర్జించిపెడుతుంది. మిమ్మల్ని మీరు సాధన చేసుకున్నట్లయితే జీవితానికీ, తద్వారా సమాజానికీ కూడా మేలు జరుగుతుంది. చాకలివాడు బట్టలను ఉతికినట్లుగా, దూదేకులవాడు ప్రత్తిని ఏకినట్లుగా మేము మా జీవితాన్ని అత్యంత పరిశుభ్రం గావించుకున్నాము. ఇంతగా శుభ్రం చేసుకున్న (తెల్లని) వస్త్రం మీద ఏ రంగైనా(డై) అద్దబడు తుంది. అలాగే మాలిన్యం లేని జీవితంలో గాయత్రీమంత్రమైనా, హనుమాన్‌మంత్రమైనా అది ఏ మంత్రమైనాసరే తప్పకుండా సిద్ధిస్తుంది.

## జీవితంలో పవిత్రత యొక్క పేరే ఆధ్యాత్మికత

ఆధ్యాత్మిక జీవన పథంపై పయనించదలచుకున్న వ్యక్తి మొట్టమొదట తనలోని బలహీనతలను, దోషాలను గుర్తించి వాటిని తొలగించుకొని తనను తాను చక్కదిద్దుకొనే ప్రయత్నం చెయ్యాలి. సాధన చేసే పద్ధతినీ, ఆలోచనావిధానాన్నీ పూజా వేదిక వరకు మాత్రమే పరిమితం చెయ్యవద్దు. అంటే అవి మీ జీవితంతో ముడివడి ఉండాలి. అందుచేత మీ వ్యక్తిత్వాన్నీ, ఆలోచనలనూ పూజామయం చెయ్యండి. ఇక చూడండి! మీ జీవితాలలో ఎటువంటి అద్భుతాలు చోటుచేసు కుంటాయో. ఐతే ఆ అద్భుతాలను మీరు అనుభవించవద్దు. ఇతరులకు వాటిని పంచిపెట్టండి. చెట్టు తనకు కాసిన ఫలాలను తాను తినదు. ఇతరులకే ఇస్తుంది. మేఘం తనలోని జలాన్ని తాను త్రాగదు. పరులకోసం వర్షిస్తుంది. అలాగే మీరు కూడా మీకు లభించిన సిద్ధులను ఇతరులకు ఇవ్వటంలోని ఆనందాన్ని అనుభవించండి.

## లోకహితం కోసమే సిద్ధులు లభిస్తాయి

సిద్ధులను మీరు నేరుగా ఉపయోగించుకోలేరు. నేరుగా ఉపయోగించుకొనగలిగింది ఒక్క తపశ్శక్తి మాత్రమే! తపస్సును ఉపయోగించండి–పుణ్యమును ఆర్జించండి! మేము జీవితపర్యంతమూ తపస్సు చేస్తూనేవున్నాము–పుణ్యాన్ని ఆర్జించుకుంటూనే వున్నాము. జన్మత: బ్రాహ్మణులము. దానికి వన్నెతెస్తూ సిసలైన బ్రాహ్మణుని వలె జీవించాము. ఫలితంగా భగవంతుడు పూర్వం వలెనే బ్రాహ్మణునికి ఇచ్చిన అపూర్వ గౌరవాన్ని మాకు ప్రసాదించాడు. ఉదా॥ శ్రీకృష్ణుడు సుదాముని చరణాలను అభిషేకించి ఆ పాదజలాన్ని స్వీకరించాడు. విష్ణుమూర్తి భృగుమహర్షి పాదతాడనాన్ని కూడా భాగ్యంగా తీసుకున్నాడు. అంతటి మహోన్నత గరిమను దేవుడు మాకు ఈ జీవితంలోనూ ప్రసాదించాడు.

## సాధుసత్పురుషుల జీవన దృష్టికోణం

సుఖాలను పంచండి–దుఃఖాలను స్వీకరించండి! గౌరవ ప్రదమైన మంచి జీవితాన్ని జీవించండి. విశ్వహితం కోసం ఆలోచించండి. సమాజంలో సంభవించే దుఃఖాలలో, బాధలలో పాలుపంచుకోండి. మీకు లభించిన సుఖసౌఖ్యాలను ఇతరులకు పంచండి. ఇతరుల దుఃఖాలను స్వీకరించేందుకు ప్రయత్నిం చండి. దీనినే ఆధ్యాత్మికత అంటారు. మీ సుఖాలను ఇతరులకు పంచి – వారి దుఃఖాలను స్వీకరించే ధైర్యం చేయగలిగిననాడు తప్పకుండా మీరు మహాత్ములు కాగలరు. ఇందుకోసం మీరు వస్త్రధారణను మార్చవల్సిన పనిలేదు. భార్యాబిడ్డలను త్యజించనవసరం లేదు. మీరు ఇంట్లోనే తపోవనాన్ని తీసుకు రండి. మనస్సులో భగవంతుడుని ప్రతిష్ఠించుకోండి. మీరు

**ప్రతి క్షణం నవ్వుతూ నవ్విస్తూ జీవించాలి**

పూజలు, జపాలు చేయటంతో పాటు గౌరవప్రదంగా జీవించటం అలవరచుకోండి. నేను హామీ ఇస్తున్నాను. ఇక మీ జీవితంలో ఎటువంటి అద్భుతాలు జరుగుతాయో చూడండి.

బోషాణం పెట్టె లోపల తోలు సంచీ ఉంది. సంచీ లోపల బంగారునగలు ఉన్నాయి. మీ స్థూలశరీరం బోషాణం పెట్టె ఐతే-సూక్ష్మశరీరం తోలుసంచీ (లెదర్‌బ్యాగ్)! కారణ శరీరం ఆభరణాలు! ఇందులోనే సమస్త సంపదలు నిండి ఉంటాయి. అన్ని విధములైన సిద్ధులు, అద్భుతాలకు ఆధారం కారణ జీవనమే! దానినే మనం ఆధ్యాత్మిక జీవనం అంటున్నాం. దానిని పవిత్రమూ, స్వచ్ఛమూ చేసుకోవాలంటే మన వ్యక్తిగత జీవితాన్ని శ్రేష్ఠంగా మలచుకోవాలి.

వ్యక్తిగత జీవితం శ్రేష్ఠం కావించుకొనలేకపోతే మీరు పెద్దగా పనిచెయ్యలేరు. ఫలితంగా మానసిక దౌర్బల్యం (బలహీనత) ఏర్పడుతుంది. దానితో మీరు ఇతరులను కూడా నిరాశా వాదం లోకి నెట్టివేస్తారు. ఫలితంగా పరిస్థితి అస్తవ్యస్తమౌతుంది. ఇంతవరకు నేను ఒక పిల్లవాడికి చెప్పినట్లు మీకు సమస్తమూ తెలియజేశాను. ఏ విధమైన జీవనమార్గంపై పయనించాలను కుంటున్నారో నిర్ణయించుకోవటం ఇక మీవంతు!!

– *అఖండజ్యోతి, ఫిబ్రవరి 2017*

అనువాదం: *శ్రీమతి కె. కృష్ణకుమారి*

## స్నేహ ధర్మం

*ఉదారమైన ఆత్మీయత ముందు ఎంతటి త్యాగమైనా అల్పమనే చెప్పాలి. చైతన్య మహాప్రభువు యొక్క అసలు పేరు నిమాయి. 16 సం॥ల వయస్సులో ఇతడు పంచటీక్ అనే పేరుగల వ్యాకరణ గ్రంథానికి అతి సరళమైన వ్యాఖ్యానాన్ని వ్రాశాడు. అది చూచి ఆనాటి మూర్ధన్యులు అతడిని వేనోళ్ళ ప్రశంసించారు. వ్యాకరణ అధ్యయనం తరువాత ఇతడు న్యాయశాస్త్రాన్ని అభ్యసించసాగాడు. అతనితోపాటు అతని సహాధ్యాయుడు రఘునాథ్ ధీధితి అనే పేరుగల గ్రంథాన్ని రచించాడు. అర్వాచీన న్యాయ గ్రంథాలలో తన గ్రంథం అద్వితీయమైనదిగా ఉండాలని ఇతను బలంగా కోరుకునేవాడు. కానీ నిమాయి ఒక న్యాయశాస్త్ర గ్రంథాన్ని లిఖిస్తున్నాడని తెలిసి ఇతడు భయకంపితుడయ్యాడు. నిమాయీ రచించిన వ్యాకరణ టీక ద్వారా అతడి పాండిత్య ప్రతిభలు సర్వులకు తెలుసును. అందువలన రఘునాథ్ మనసులో తన గ్రంథం కంటే నిమాయీ గ్రంథం ఉత్కృష్టంగా ఉండరాదన్న ద్వేషపూరితమైన ఆలోచన కలిగింది.*

*ఒకసారి నిమాయిని బ్రతిమాలి అతని గ్రంథాన్ని చూడాలనే కోర్కెను వ్యక్తం చేశాడు. నిమాయి మొదట మాట తప్పించటానికి ప్రయత్నించి, అతని అభిలాషను చూచి కాదనలేక గ్రంథాన్ని వెంటపెట్టుకొని తెచ్చి స్కూలు నుండి ఇంటికి తిరిగి వచ్చేటప్పుడు నావలో కూర్చొని తన గ్రంథాన్ని మిత్రునికి వినిపించసాగాడు. వినేకొలది రఘునాథ్ మనోవ్యథ పెరగనారంభించింది. తరువాత అతడు ఉక్రోషంతో పసిపిల్లవానివలె వెక్కి వెక్కి ఏడ్వసాగాడు. మిత్రుని యొక్క ఈ మానసిక పరిస్థితిని చూచి నిమాయి పట్టరాని ఆశ్చర్యంతో మిత్రమా! నీవు ఎందుకు ఇంతగా రోదిస్తున్నావు?' అని ప్రేమతో ప్రశ్నించాడు. దానికి రఘునాథ్ న్యాయశాస్త్రంలో నా గ్రంథమే సర్వశ్రేష్టమైనదిగా అంగీకరించబడాలని అనుకొన్నాను. కానీ నీ గ్రంథం నా ఆకాంక్షమీద నిప్పులు పోసి దహించి వేసింది. ఈ నీ గ్రంథాన్ని చూశాక నా గ్రంథాన్ని ఎవరు పట్టించుకొంటారు? అని పలికాడు. అది విన్న నిమాయి, మిత్రుని భుజం తట్టి మిత్రునికి ఇంతగా కష్టం కలిగించిన గ్రంథం నాకెంత కీర్తి ప్రతిష్ఠలు తెస్తే ఏమి లాభం? అని పలికి ఆ పుస్తకాన్ని గంగలోకి విసిరివేశాడు.*

*ప్రతీ చిన్నదానికి వ్యక్తిగత లాభమే తప్ప తమకంటే ఎంతో ఉత్కృష్టులైన మిత్రుల ప్రగతికి స్వార్థంతో ఆనకట్టలు వేసే నేటి సభ్య సమాజంలో త్యాగమూర్తులు, స్నేహధర్మం కోసం సమస్త కృషిని నీట ప్రవహింపజేసే చైతన్య మహాప్రభువులు ఎంత వెతికినా ఒక్కరు లభించటం కష్టమేనేమో!*

– ప్రజ్ఞాపురాణం నుండి

అనువాదం: *శ్రీమతి గౌరీ సావిత్రి*

**జీవితం క్షణభంగురమైనది, ఎప్పుడు పిలుపు వస్తుందో చెప్పలేము**

నావారితో నా మాట

# తొమ్మిది సంవత్సరాల మాతృశక్తి శ్రద్ధాంజలి నవసృజన మహాపునశ్చరణ-5

## జన్మశతాబ్ది ప్రజా జాగరణ పాదయాత్ర

***మే 2017 'అఖండజ్యోతి' నుండి మనం చెప్పుకొస్తున్న మహాపురశ్చరణ 9 జులై నుండి ప్రారంభమైపోయింది. దీన్ని మూడేసి సంవత్సరాల త్రివిధ సాధనాపరంగా విభజించడం గురించి మీకు తెలుసు. 2026 సంవత్సరం, మూడు విశేషమైన సందర్భాల సంయోగం. మన శక్తి స్వరూపా మాత భగవతీదేవి శర్మగారి జన్మశతాబ్ది. ప్రస్తుతం శాంతికుంజ్‌లో వెలుగుతున్న అఖండదీపం వెలిగించి (1926 వసంత పంచమి, జనవరి 20) అప్పటికి నూరు సంవత్సరాలు. శ్రీ అరవిందుల వారు సిద్ధిదినం (24 నవంబరు 1926) ప్రకటించి నూరు సంవత్సరాలు. మహాపురశ్చరణలోని మొదటి సంవత్సరం ఉపాసనాత్మక క్రమంలో పొద్దున ఆత్మబోధ సాధన, పూజాదులతో పాటు మరొక ఐదు మాలలు గాయత్రి (లేదా అరగంట సేపు జపం) లేదా 50సార్లు గాయత్రి మంత్రలేఖనం లేదా ఐదు సార్లు గాయత్రి చాలీసా పఠనం. వాటితోపాటు ప్రాణసంచార ధ్యానం చేయాలి. వీటితో ఒక సాధకుడు ఐదు లక్షల 27 వేల, ఐదు వందల మంత్ర జపం పూర్తి చేయగలడు. సాధనాత్మక క్రమంలో 'నేను ఏమిటి?', క్రాంతిధర్మీ సాహిత్యం మరియు గురువుగారి కొన్ని వాఙ్మయాలు స్వాధ్యాయానికి నిర్ణయించబడ్డాయి. సాప్తాహిక ఉపవాసం, చింతన, మనన మరియు చతుర్విధ సంయమ పాలనల అభ్యాసం.***



ఆరాధనాత్మక క్రమంలో యువశక్తి, నారీశక్తి మరియు ప్రజ్ఞ పరిజనుల సామర్థ్యానికి ధన్యత చేకూరే విధమైన బాధ్యతలు అప్పగించబడ్డాయి. ఇందులో అధిక సంఖ్యలో యువతను చేర్చుకోవడం, వైజ్ఞానిక ఆధ్యాత్మికత పై గంభీరమైన చింతన, సంవాద క్రమం, శిక్షణ శిబిరాలు మరియు యువ సంఘటన పల్లెస్థాయి వరకు చేర్చే ప్రయత్నం కొనసాగుతుంది. కన్యాప్రావీణ్య శిబిరాలు, మాతా భగవతీ వాత్సల్య యోజనలకు కొత్త రూపునిచ్చే కార్యక్రమం.

మొదటి మూడు సంవత్సరాలలో చేపట్టిన ముఖ్యమైన ప్రచారాత్మక కార్యాలు

1) ప్రజా జాగరణ యాత్ర, 2) సంచార సాధనల ద్వారా మిషన్ ఆలోచనాధార విస్తృతి, 3) గాయత్రీ తత్త్వదర్శన విస్తృతి, 4) యుగ సాహిత్య విస్తారం, 5) పలుచోట్ల యువ సమ్మేళనాలు, 6) దురాచారాల ఉన్మూలనకు ప్రగతిశీల జాతీయ సమ్మేళన - కుటుంబ సామరస్యం, 7) రాష్ట్రీయ మాతృశక్తి సమ్మేళనం, 8) ఇతర సంఘటనలు - ధర్మ సంప్రదాయలతో కలిసి యుగనిర్మాణ సర్వస్వీకృతి స్వరూపాన్ని ప్రదర్శించడం, 9) ఆందోళన పరిషత్తుల ఘటన, 10) ఇంటింటికీ ప్రజ్ఞా పురాణ కథల తత్త్వదర్శనం అందించడం, 11) ఆలోచన క్రాంతి దేశ వ్యాప్త-విశ్వవ్యాప్త విస్తరణ, 12) యుగనిర్మాణ సత్సం కల్పాల స్థాపన, అందరి ఆమోదం - స్వీకృతి సేకరిం చడం, 13) గురుపరంపరలో 1957నుండి దీక్ష తీసుకున్న పరిజనులందరినీ వెతికి వారిని మళ్ళీ ముఖ్యధారలోకి తీసుకురావడం, 14) అన్ని విద్యాలయాలు, మహా విద్యాలయాలకి యుగ నిర్మాణ అభియానం విస్తరింపజేయడం.

రెండవ మరియు మూడవ త్రివర్షీయ ప్రణాళికల్లో మరిన్ని సృజనాత్మక, సంఘర్షాత్మక క్రమాలు జోడింపబడతాయి. వాటి గురించి వచ్చే సంచికల్లో విస్తారంగా తెలుపబడుతుంది.

ప్రజాజాగరణ పాదయాత్రకి కనీస అవధి మూడు సంవత్సరాలు, వీలుని బట్టి గరిష్టంగా ఆరు లేక తొమ్మిది సంవత్సరాలు పొడిగించవచ్చు. యాత్రా క్షేత్రం 1) సంపూర్ణ భారతదేశం, 2) సమస్త భూప్రపంచం. ఇందులో 1) సమస్త శక్తిపీఠాలు, ప్రజ్ఞాపీఠాలు, జాగృత ప్రజ్ఞా కేంద్రాలు, ఇతర ప్రజ్ఞా కేంద్రాలు, చరణ పీఠాలు చేర్చబడతాయి. దారిలో వచ్చే నగరాలు, గ్రామాల్లో ప్రచారం కొనసాగుతుంది. సంపూర్ణ సమయదానులు నలుగురు, ముగ్గురు సంగీతకారులు, ఒక సహయోగి కలిపి ఒక సమూహం. దారిలో పాతిక, ముప్ఫై మంది కలుస్తూ నడుస్తారు. స్థానిక పరిజనులు కూడా తోడుగా నడుస్తారు.

**మూర్ఖులు ముందు మాట్లాడి తరువాత ఆలోచిస్తారు**

2) భోజనం, బస, సాహిత్య ప్రచారానికి ఒక వాహనం వారితోనే ఉంటుంది. వీలైన చోటలకు ఒక మోటరు సైకిలు, వీడియో రథం వెళ్తాయి. సాహిత్యం ద్వారా యుగాంతర చైతన్యాన్ని వెలుగులోకి తేవడం ముఖ్యమైన పని. వీలైనంత ఎక్కువ మందితో సంపర్కం, అఖండజ్యోతి (యుగశక్తి గాయత్రి) పత్రిక సభ్యత్వం పెంచడం, ప్రతి శక్తిపీఠంలో, దారిలో వచ్చే ముఖ్యమైన తీర్థస్థలాల్లో ప్రజాశక్తి జాగరణ సాధన, త్రికాల సంధ్య, సాయంకాలం దీపయజ్ఞం జరపాలి. అలాగే స్కూళ్ళు, కాలేజీలలో సెమినార్లు, గోడల మీద సద్వాక్యలేఖనం, స్టిక్కర్ల వితరణ, స్వచ్ఛతా అభియానం, మీడియా కవరేజి, పండగల నిర్వహణ, ప్రముఖులతో భేటి, ఎన్నుకోబడ్డ స్థలాల్లో పుస్తక ప్రదర్శనలు.

22 జనవరి, 2018, వసంతపంచమి నుండి ఈ ప్రచారం మొదలుపెట్టడానికి సమయదానుల సూచి ఇప్పటి నుండే తయారు చేయడం మొదలుపెట్టాలి. సంపూర్ణ, అంశకాలిక సమయదానులు, వీలైనంత మంది స్థానికంగా తమ పేర్లు నమోదు చేసుకోగలరు. రూట్ చార్టు, స్థానిక పరిస్థితులను బట్టి కార్యక్రమ స్వరూపాన్ని రూపొందించుకోవాలి. సమయ దానులు, యాత్రికుల ప్రత్యేక దినచర్య ముందే నిర్ధారించు కోవాలి. స్థానికంగా ఒక సంచాలన సమితి ఏర్పాటు చేసుకోవాలి. పాదయాత్ర మొదలు, అఖరు తేదీలు, బడ్జెట్‌ను ముందే నిర్ధారించుకుని సూచనలు ప్రకటించాలి. యాత్ర అంతటా సురక్షవ్యవస్థకు సంబంధించి జాగ్రత్తలు తీసుకోవాలి. ఇతర సాంప్ర దాయాలు, ఔదార్యులను కలసి యాత్ర ఉద్దేశం తెలపాలి. ప్రచారానికిగాను లాప్‌టాప్, స్లైడ్ ప్రొజెక్టర్, మల్టీ మీడియా ప్రొజెక్టర్ మరియు సంగీత వాయిద్యాలను ఏర్పాటు చేసుకోవాలి.

ప్రాంతీయ, క్షేత్రీయ యాత్రలు, ఒక శక్తిపీఠం నుండి మరొక శక్తిపీఠం వరకు యాత్రలకు ప్లాన్ చేసుకోవాలి. గురుపూర్ణిమ 2026 లోపు అంతరాష్ట్రీయ యాత్రలు, శ్రీలంక, నేపాల్, తూర్పు ఆఫ్రికా దేశాలు, ఆస్ట్రేలేషియా (ఆస్ట్రేలియా, ఫిజి, న్యూజిలాండ్), యూరోపియన్ ద్వీపాలు, ఉత్తర దక్షిణ అమెరికాలు, కెనడా దేశాలు కూడా నిర్ధారించుకోవచ్చు.

పరమవందనీయ మాతాజీ సజల సంవేదన, పరమపూజ్య గురువుగారి ప్రఖర జ్ఞానం అందరికీ అందివ్వడమే ఈ యాత్ర ముఖ్య ఉద్దేశం. సార్వభౌమిక యుగనిర్మాణ స్వరూపాన్ని గురువుగారు ఏర్పర్చిన శతసూత్ర యుగనిర్మాణ యోజన ద్వారా అందరికీ అందివ్వడం. స్థానిక శక్తిపీఠాల గరిమను పెంచి, ప్రజాజాగృతికి కేంద్రంగా మార్చడం, కార్యకర్తల్లో పరివ్రాజ్యానికి స్ఫూర్తి కల్పించడం. ప్రతి ఉపజోన్‌లో ఆరు జిల్లాలున్నా, 108 ఉపజోనుల్లో మొత్తం వచ్చేస్తుంది. ఈ మహత్తర ప్రణాళిక అందరి సూచనలు ఆహ్వానిస్తుంది.

### యుగసృజన

26,27,28 జనవరి 2018న యువక్రాంతి సంవత్సర సమాపన కార్యక్రమం నాగపూర్‌లో జరుగనున్నది. ఇందులో నాలుగు దిక్కులనుండి వచ్చే రథాలు కలవబోతున్నాయి. ఈ వీడియో రథాలు దేశమంతటినీ మేలుకొల్పుతూ వస్తాయి. 26,27 జనవరిన దేశమంతటా జరిగిన యువక్రాంతి కార్యక్రమాల ప్రదర్శన జరుగుతుంది. 28 జనవరి, ఆదివారం నాడు యువ ఎంసెపో రూపంలో ఒక విరాట్ ఆయోజనతో సమాపన జరుగుతుంది. (కార్యక్రమం గురించి విస్తారంగా వచ్చే సంచికలో).

## నా వారితో నా మాట (ద్వితీయం)

### మొదటి చరణం

### యువదృష్టిలో విస్తార త్రైవార్షిక ప్రణాళిక

ఈ మహాపురశ్చరణలో చేయవలసిన పనుల క్రమం అందరికీ సులువుగా గుర్తుండే విధంగా క్రింద ఇవ్వబడుతున్నది–

**1. సాధనాత్మకంగా –** అందరూ తమ నిత్యజపంతో పాటు ఐదు మాలలు ఎక్కువ సజలశ్రద్ధ విస్తరించడానికి చేస్తారు. లేదా 50 సార్లు మంత్రలేఖనం లేదా ఐదు సార్లు గాయత్రి చాలీసా పఠనం. దీనికి సుమారు అరగంట సేపు మాత్రమే పట్టినా, ప్రఖరత విస్తరించడానికి నియమబద్ధంగా చేయడం చాలా ముఖ్యం.

**2. యజ్ఞ ఉద్యమం –** గృహే గృహే గాయత్రి యజ్ఞ శృంఖలలో భాగంగా ఒక కోటి ఇళ్ళల్లో రాబోయే మూడు సంవత్సరాలల్లో యజ్ఞాలు నిర్వహించాలి. బలివైశ్యతో మొదలుకుని ఇంటింటా ఒకటి కాని ఐదు కుండీల యజ్ఞం కాని జరగాలి. గాయత్రీ మంత్రం, మృత్యుంజయ మంత్రాలతో ఆహుతులు ఇస్తే చూస్తూ చూస్తూ ఇళ్ళల్లో, సమాజంలో వాతావరణం మారుతూ కనిపిస్తుంది. ఇప్పటి సంకల్పం కోటి ఇళ్ళదే అయినా, తరువాత అది ఐదు, పది రెట్లు పెరుగుతుంది. కుటుంబ నిర్మాణంతో

తెలివైనవారు ముందు ఆలోచించి తరువాత మాట్లాడుతారు

పాటు, వాతావరణ కాలుష్య నివారణకు కూడా ఇది అందరికీ అనువైన ప్రయోగం.

**3. సంస్కారవంతమైన తరాన్ని నాటుదాం –** ఇందులో భాగంగా దంపతుల శిబిరాలు, కుటుంబ ప్రజ్ఞా ఆయోజనలు (కొడుకు–కోడలు,కూతురు–అల్లుడు), గర్భ సంస్కారాలు (పుంబ్ సెరమెనీ, పుంసవన సంస్కారం), నామకరణం, అన్నప్రాసన, ముండన, అక్షరాభ్యాస, దీక్ష సంస్కారాలు, తరువాత పుట్టినరోజు, పెళ్ళిరోజు – ఈ విధంగా తొమ్మిది సందర్భాల్లో సంస్కారవిధానాన్ని విస్తరింపజేసి, సుసంస్కారిత వ్యాప్తి చేయడానికి సమూహ ప్రయత్నం దేశవ్యాప్తంగా, విదేశాలలో కూడా జరుగుతుంది.

**4. రచనాత్మక కార్యక్రమాలకు దిశ –**

*అ) భాగీరథీ జలాభిషేక ఆయోజన* – ఇందులో గంగా శుభ్రత అభియానంలో పాల్గొనడం. గంగ, దాని 51 ఉపనదుల దగ్గర గంగ ప్రజ్ఞా మండలుల ఏర్పాటు. దానితో పాటు శ్రీరామ సరోవరాలు, కుళాయి బావుల ఏర్పాట్లు. ఇళ్ళల్లో వాటర్ హార్వెస్టింగ్ ప్రోత్సహించడం. జలవనరుల నిత్య పరిశుభ్రత మరియు తనిఖీలు.

*ఆ) వృక్ష గంగా అభియానం* – జిల్లా, మండళ్ళ స్థాయిల్లో శ్రీరామ స్మృతి ఉపవనాలు మరియు వాటికల స్థాపన. ఇప్పటికే విజయవంతంగా 150 కన్నా ఎక్కువ ఉపవనాలు స్థాపించబడ్డాయి. 2026 లోపల 24 వేల ఉపవనాల లక్ష్యం. దృఢ సంకల్పం ఉంటే ఇది సంభవమే. దానితో పాటు 9 కోట్ల చెట్లను నాటి, వాటి బాగోగులు చూసు కోవడం.

